


# చిరుమర్రి చెరువు వద్ద రూ. 2.90 కోట్లతో పర్యాటక వసతుల అభివృద్ధి

ముదిగొండ మండల కేంద్రంలో 40 లక్షలతో నూతన గ్రంథాలయ భవనం

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 18, సెప్టెంబర్ 2026 16 పేజీలు





# గలీజుల గమ్మత్తు!

జిల్లాలో మైనింగ్ మాఫియా.!

**ఖమ్మం క్రైం, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త) :** జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా నిర్వహిస్తున్న స్టోన్ క్రషర్ యజమానులు మైనింగ్ అధికారులను ముడుపుల సుడిగుండంలో ముంచేసి తమ సంపదను కోటాను కోట్లకు పోగేసుకుంటున్నారనడంలో అతిశయోక్తిలేదు. జిల్లా వ్యాప్తంగా రఘునాధపాలెం, కూసుమంచి, ముదిగొండ, తిరుమలాయపాలెం, తల్లాడ ఏన్కూర్ తదితర ప్రాంతాలలో నిర్వహించబడుతున్న స్టోన్ క్రషర్లకు కేటాయించిన భూముల లీజులు పరిశీలిస్తే, మైనింగ్ అధికారుల అలసత్వం తేటతెల్లమవుతుంది. జిల్లా ఓ మండలంలో సర్వేనంబర్ 219లో ప్రభుత్వ భూమి 70.30ఎకరాలు ఉంటే, అందులో 2004సంవత్సరంలో ఓ స్టోన్ క్రషర్ కంపెనీకి 2హెక్టార్లు లీజుకు కేటాయించారు. ఆ లీజు ముగిసేగడువు 2040వ సంవత్సరంలో ముగియనుంది. ప్రస్తుతం మైనింగ్, రెవెన్యూ అధికారుల అలసత్వంతో సదరు కంపెనీ నిర్వాహకులు సుమారు 30నుంచి, 40ఎకారాలు యథేచ్ఛగా సుమారు 90అడుగుల లోతునుంచి తెల్లరాయి తవ్విప్రభుత్వానికి పంగనామాలు పెడుతుంటే..కనీసం కన్నెత్తి చూడని పరిస్థితి.

గ్రామాలలో ప్రభుత్వ భూములను కాపాడేందుకు కేటాయించిన అధికారులు ఎవరికి అందినకాడికి అందినంత దోచుకునేందుకు పూనుకోవడంతోనే ప్రస్తుతం ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయిందనేది మండలంలోని 219సర్వే నంబర్ ప్రభుత్వ గుట్టను పరిశీలిస్తే పరిస్థితి తేటతెల్లం అవుతుంది. 2004లో ప్రభుత్వ భూమిని 2హెక్టార్లు లీజుకు కేటాయిస్తే...ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం, ప్రస్తుతం లీజుకు తీసుకున్న సదరు కంపెనీ యాజమాన్యం

మాఫియాకు అండదండలనిపిస్తున్న మైనింగ్ అధికారులు.?

లీజు తీసుకున్నది గోరంత..!తవ్వింది కొండంత..!!

జిల్లాలో పలుచోట్ల ప్రభుత్వ భూముల విధ్వంసం

కన్నెత్తి చూడని రెవెన్యూ అధికారులు..

మైనింగ్ మాఫియా చేతిలో సహజసంపద ఖూనీ..

స్టోన్ క్రషర్ యాజమాన్యాల విధ్వంసం ఆపేదెవరు..?

అధిక లోడ్లతో వెళుతున్న కన్నెత్తి చూడని ఆర్టీఏ అధికారులు.

ఒప్పందం కుదుర్చుకున్న లారీలకే అనుమతులు.?

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జీరోదందా..

రోజురోజుకూ విస్తరిస్తున్న అక్రమ వ్యాపారసామ్రాజ్యం



# అభివృద్ధి పథంలో .. తెలంగాణ




**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు స్థానిక పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా డిప్యూటి సీఎం మాట్లాడుతూ, సెప్టెంబర్ 17న భారతదేశంలో అంతర్భాగంగా మారి ప్రజాస్వామ్య పాలనలోకి అడుగుపెట్టిన తెలంగాణ 1,000 రోజుల ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ప్రజాస్వామిక స్వేచ్ఛ కోసం ఉద్యమించిన యోధుల వెలకట్టలేని త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.

రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

వ్యవసాయానికి ప్రాముఖ్యత.. రైతుల సంక్షేమానికి వెన్నుదన్ను

హరిత ఇంధన రాష్ట్రంగా తెలంగాణ

ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ సిఎం

# అన్ని రంగాల్లో భద్రాద్రి అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ప్రజా సంక్షేమం, సమగ్ర ప్రగతికి పెద్దపీట: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

విద్య, వైద్యం, రవాణా, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

కొత్తగూడెం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి




# అప్పల నరసింహపురంలో తీవ్ర విషాదం

3వ పేజీలో...

పురుగుల మందు తాగి తండ్రి, కూతురు మృతి,

మరో చిన్నారికి వైద్య చికిత్సలు

మృతదేహాల వద్ద భార్య లీల, గ్రామస్తులు బంధువులు కన్నీటి రోదనలు

శోకసముద్రంగా మారిన అప్పలనరసింహపురం

నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:


ABDULKALAM INSTITUTE OF TECHNOLOGICAL SCIENCES
AN AUTONOMOUS INSTITUTION
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH, Hyderabad, an ISO 9001: 2015 Certified Institution)
Vepalagadda (V), Sujatha Nagar (M), Bhadradri Kothagudem (Dist),TG.PIN-507120
Ph. No's: 9133397892,8639164084,9704545494,9299108829.
Website: www.akits.ac.in , Email: akits.org@gmail.com

SPOT ADMISSION FOR M.Tech-CSE, M.Tech-EPS, M.Tech-TE.

A few seats are available in **M.Tech I Year** under the **Convener Quota** for Spot Admission. Interested candidates, including **TG PGECET-2026 qualified and non-qualified candidates**, are invited to attend the **SPOT ADMISSION** at the college premises as per the following schedule:
**Date:** 17.09.2026 (Thursday)
**Time:** 10:00 AM
**Venue:** College Premises
Details regarding the **Tuition fee payable, course-wise B-Category vacancies, and II-Phase non-reported candidates** are available on the college website: www.akits.org.in.
**Important Note:** Tuition fee reimbursement is **not applicable** to candidates admitted through Spot Admission.

Date:12-09-2026. Sd/- PRINCIPAL

## గ"లీజుల" గమ్మత్తు!!

### మొదటి పేజీ తరువాయి..

ఎంతవరకు తవ్వకాలు జరిపారు..? అదనంగా ప్రభుత్వ భూమితవ్వుతున్నారా..? అనే పర్యవేక్షణ లేకపోయేసరికే...ప్రభుత్వ భూములు నిషేధిత ప్రాంతాలుగా సదరు యాజమాన్యాలు చెక్ పోస్టులు ఏర్పాటు చేసుకుని ఇతరులకు ప్రవేశం లేదు... అని బోర్డులు ఏర్పాటు చేసే స్థితికి చేరింది.

**లీజు'గోరంత..తవ్వేది కొండంత..?**

ప్రభుత్వ నియమనిబంధనలప్రకారం సదరు కంపెనీ యాజమాన్యాలు లీజుల పేరుతో తవ్వకాలకు అనుమతులు పొంది, తమ ఇష్టారాజ్యంగా రాత్రిపగలు తేడాలేకుండా తమ కాలపరిమితి ముగియకముందే తవ్వకాలు పూర్తి చేసి, సంబంధిత అధికారులకు ముడుపులు ముట్టచెబుతూ అదనంగా తవ్వకాలు జరుపుతున్నా పట్టించుకునే నాథుడు లేక, భవిష్యత్ తరాల భవిష్యత్ శూన్యంలోకి నెట్టబడుతుంది. అధికారులు స్టోన్ క్రషర్ యజమానులు ముట్టచెప్పే ముడుపుల సుడిలో కొట్టుమిట్టాడుతూ..నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతోనే వారి ఆటలు సాగుతున్నాయనేది స్పష్టం.

**మైనింగ్ అధికారుల అండదండలతోనే మాఫియా ఆటలు.**

నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్న మాఫియాకు మైనింగ్ అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని స్టోన్ క్రషర్స్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం కు ప్రతిరోజు 200 పైగా లారీలు తరులుతున్నట్లు తెలుస్తోంది. ఒక్కో లారీ నుంచి గరిష్టంగా నెలకు 25 వేలు ఓ శాఖకు ముట్ట చెప్తున్నట్లు తెలుస్తోంది. సుమారు 200 పైగా లారీలు అడ్డగోలుగా ఎలాంటి వే బిల్లులు పర్మిట్లు లేకుండా అధిక లోడ్లతో వెళుతున్న రవాణాశాఖ అధికారులు సైతం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అక్రమంగా రాత్రి పగలు టిప్పర్లు, లారీలతో తోలకాలు జరుగుతున్నా సంబంధిత మైనింగ్ ఆర్టిఏ అధికారులు తమకేం పట్టనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**జిల్లాకలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకుంటారా..?**

జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా నిర్వహించబడుతున్న స్టోన్ క్రషర్ల నిర్వహణ పట్ల, వాటికి కేటాయించిన ప్రభుత్వ భూముల లీజుల పట్ల, వారు ప్రస్తుతం ఉన్న పరిధిలను పరిశీలించి, రీ సర్వే నిర్వహించి అదనంగా తవ్వకాలు జరిపితే ప్రభుత్వ నియమనిబంధనలప్రకారం అనుమతులు రద్దు చేసి, తగిన నష్టపరిహారం విధించాలని జిల్లా ప్రజలు, ప్రభావిత ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. ఇష్టారాజ్యంగా అనుమతులకు మించి తవ్వకాలు జరుపుతున్నా కనీసం కన్నెత్తి చూడని సంబంధిత మైనింగ్, రెవెన్యూ అధికారులను తక్షణమే విధులనుంచి సస్పెండ్ చేసి సహజసంపదను కాపాడాలని కోరుతున్నారు.

## అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తెలంగాణ

### మొదటి పేజీ తరువాయి..

ప్రజా ప్రభుత్వం పూర్తి చేసుకున్న పాలనలో పేదలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యతనిచ్చామని డిప్యూటీ సీఎం తెలిపారు.మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రూ. 500 కే గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో మహిళలు ఉచిత ఆర్టీసీ ప్రయాణాల ద్వారా రూ. 343.44 కోట్లు ఆదా చేసుకున్నారని వివరించారు.

రైతు భరోసా ద్వారా ఖమ్మం జిల్లాలోని 3,41,913 మంది రైతులకు రూ. 427.96 కోట్లు అందించామని, పంట రుణమాఫీ కింద 1,31,760 మంది రైతులకు రూ. 912.61 కోట్ల రుణభారం నుంచి విముక్తి కల్పించామని తెలిపారు.

గృహజ్యోతి కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే 2.49 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 2030 నాటికి 20,000 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యమే లక్ష్యంగా తెలంగాణను హరిత ఇంధన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.

సీతారామ ఎత్తిపోతల పథకం, పాలేరు లింక్ కాలువ, మున్నేరుపాలేరు లింక్ కాలువ, జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వేగవంతం చేశామని తెలిపారు. ఖమ్మం నగరాన్ని వరదల నుంచి రక్షించేందుకు రూ. 525.36 కోట్లతో వరద రక్షణ గోడ నిర్మిస్తున్నామన్నారు.

జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు, ఇంజినీరింగ్, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేస్తూ ఆసుపత్రులలో అత్యాధునిక వైద్య వసతులను కల్పిస్తున్నామని తెలిపారు.

జిల్లాలో తొలి దశలో 16,597 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి రూ. 491.8 కోట్ల ఆర్థిక సాయం అందించామన్నారు. అలాగే పేదలకు ప్రతి నెలా ఉచిత సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. టీఐపాస్, పీఎమ్ఈజీపీ ద్వారా రూ. 577 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించి యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రతి కుటుంబ సంక్షేమం, ప్రతి ప్రాంత సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

వేడుకల్లో భాగంగా పీఎంశ్రీ జెడ్పీహెచ్ ఎస్, పందిళ్లపల్లి విద్యార్థినులు ప్రదర్శించిన ప్రజాపాలన పాట, ఎంజేపీటీబిసి, డబ్ల్యూఆర్జేసి, లంకపల్లి, దానవాయిగూడెం విద్యార్థినులు ప్రదర్శించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ పాట, టీజీఎస్డబ్ల్యూఆర్ఎస్, జేసి టేకులపల్లి విద్యార్థులు ప్రదర్శించిన పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా పాటపై నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

తెలంగాణ అమరవీరులు జర్పుల సురేష్, మీనా వేణు, వెంపడి రామకృష్ణ, ఎస్కె. మహమూద్ పాషా, యన్మందుల వేణుగోపాల్ ల కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు.

అనంతరం వ్యవసాయ, ఉద్యానవన, డిఆర్డిఎ, సంక్షేమం, వైద్య ఆరోగ్య, అటవీ, విద్యా, ఎస్సీ/ఎస్టీ/బిసి/మైనారిటీ సంక్షేమం, విద్యుత్, సైబర్ నేరాలు, టిజి ఆర్టీసీ, పౌరసరఫరాలు, మోడల్ స్కూల్స్ శాఖలచే ఏర్పాటుచేసిన స్టాళ్లను డిప్యూటీ సిఎం పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రాంమూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## చిరుమర్రి చెరువు వద్ద రూ. 2.90 కోట్లతో పర్యాటక వసతుల అభివృద్ధి

**ముదిగొండ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

చిరుమర్రి చెరువు వద్ద రూ. 2.90 కోట్లతో పర్యాటక వసతుల అభివృద్ధి పనులకు రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేశారు. ఖమ్మం జిల్లాలోని!! చిరుమర్రి చెరువును ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, జిల్లాలో పర్యాటకాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, స్థానికులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా చెరువును సుందరీకరిస్తున్నామని స్పష్టం చేశారు.

ఈ ప్రాజెక్టు కోసం వైటీ సి శాఖ ద్వారా రూ. 2.90 కోట్ల పరిపాలనా అనుమతులను ప్రభుత్వం మంజూరు చేసింది. నిర్ణీత ఆరు నెలల గడువులోగా పనులన్నింటినీ పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఇక్కడ పర్యాటకుల సౌకర్యార్థం రెండు ఫుడ్ కియోస్కులు (ఆహార శాలలు), విశ్రాంతి కోసం సుందరమైన గెజిబోలు, ఆధునిక టాయిలెట్ బ్లాక్, మెరుగైన విద్యుద్దీకరణ, ఆకర్షణీయమైన ల్యాండ్‌స్కేప్, హార్డ్‌స్కేప్ తోటలు, నడక దారులు మరియు విశాలమైన పార్కింగ్ వసతులను అందుబాటులోకి తీసుకురానున్నారు. త్వరలోనే పనులన్నీ పూర్తి చేసి ఈ పర్యాటక కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అధికారులు తెలిపారు.

ముదిగొండలో రూ. 40 లక్షలతో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ముదిగొండ మండల కేంద్రంలో గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో రూ. 40 లక్షల వ్యయంతో చేపడుతున్న నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేశారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రజలకు ఆధునిక వసతులతో కూడిన సమాచారాన్ని అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతా యని తెలిపారు. ఈ గ్రంథాలయ భవన నిర్మాణం వేగవంతంగా పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత ఈ గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన**

ముదిగొండ మండలంలోని వనంవారి కృష్ణపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 20 లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సుడా చైర్మన్ దుర్గాప్రసాద్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల ఆరాధ్య దైవం కెసిఆర్

### మాజీ ఎమ్మెల్యే సండ్ర

**పెనుబల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలోని గిరిజనుల ఆరాధ్య దైవం కేసీఆర్ మాత్రమేనని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. గిరిజనలకు ఆరు శాతం నుండి 10 శాతం వరకు రిజర్వేషన్లు పెంచి నేటికి నాలుగు సంవత్సరాల పూర్తయిన సందర్భంగా పెనుబల్లి మండలం సూర్యబంజర్ తండా లో మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ సాధికుడు కెసిఆర్ చిత్రపటానికి సండ్ర గ్రామస్తులతో కలిసి పాలాభిషేకం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ హయంలోనే ప్రత్యేక గిరిజన పంచాయతీలు ఏర్పాటు చేయడం జరిగిందని, మన అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, తండాలలో గూడేలలో మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత కేసీఆర్ దేనని కొనియాడారు. ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి కి కెసిఆర్ కుటుంబం మీద ఉన్నంత శ్రద్ధ ప్రజల మీద లేదన్నారు. అలాగే 22ఏ మీద సిట్టింగ్ జడ్జ్ తో విచారణ జరిపించాలని హరీష్ రావు విసిరిన సవాల్ ను స్వీకరించే దమ్ము ఉందా అని ప్రశించారు. 5 ఐటీడీ ఐ లు నూతన ఏఏర్పాటు లు ఎమైంది, 3 కార్పొరేషన్ ఏర్పాటు లు ఎమైంది, అధికారం లోకి వచ్చి 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని నేటికీ 1000 రోజులైనా దిక్కు లేదు ఇప్పటికైనా కెసిఆర్ కుటుంబం పై ఆరోపనులు మని ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. అదేవిధంగా సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఉన్న తండాల, గూడెం ల లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముందుగా వందలాది మంది తో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి ఏర్పాటు చేసిన కెసిఆర్ చిత్రపటానికి మహిళలతో కలిసి పాలాభిషేకం, పూలభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గిరిజన నాయకులు వంకోడత్ మురళి, వంకోడత్ రజిత, తేజవత్ తావు నాయక్, మూడు వాసు, వంకోడత్ నాగేశ్వరావు, బానోత్ శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు ,మాజీ జడ్పీటీసీ చక్కిలాల మోహన్ రావు, నాయకులు బెల్లం కొండ చలపతిరావు, మందడపు అశోక్ కుమార్, నీలాద్రి బాబు, యలమర్తి శ్రీను, చింతనిప్పు శ్రీనివాసరావు, చక్కిలాల లక్ష్మణరావు, తన్నీరు కృష్ణ,పొట్లపల్లి నాగప్రసాద్,వేముల సతీష్ ,పెద్దబాబు ఇమ్మడి వెంకటేశ్వరావు, రాజబాబు, గౌస్ మరకాల చంటి, జనార్దన్ ,కోట ప్రభాకర్, ఆనందరావు, పదం శ్రీను, సర్పంచులు మందడపు లీలావతి, బానోతు పాపా, గుగులోత్ హైమావతి, కొంగల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సర్పంచ్ నేతాజీ ఆకస్మిక తనిఖీ

### మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా

**చింతకాని ప్రభాతవార్త**



మండల పరిధిలో నేరడ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆయన స్వయంగా పరిశీలించారు. వంటగదిలోకి వెళ్లి బియ్యం, కూరగాయల నిల్వలు, వంట చేసే విధానం, పరిశుభ్రతను పరిశీలించిన అనంతరం విద్యార్థులతో కలిసి వరుసలో కూర్చొని భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆప్యాయంగా పలకరిస్తూ "భోజ నం ఎలా ఉంది నాన్నా? రుచిగా ఉందా? రోజూ ఇలాగే పెడుతున్నారా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా?" అంటూ ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం సర్పంచ్ నేతాజీ మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలంతా మన పిల్లలే అని వారికి అందించే భోజనం విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని సూచించారు. నాణ్యత లేని బియ్యం, కూరగాయలు వాడితే సహించేది లేదని, ప్రతిరోజూ మెనూ ప్రకారం గుడ్డు, పప్పు, ఆకుకూరలతో కూడిన పౌష్టికాహారం అందించాలన్నారు. వంటగది, తినే ప్రదేశం ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులు కూడా భోజన సమయంలో పిల్లలతోనే ఉండి నాణ్యతను గమనించాలని కోరారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీతో పాఠశాల సిబ్బంది అప్రమత్తమయ్యారు. సర్పంచ్ విద్యార్థులతో కలిసి భోజనం చేయడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోట బాలఏసు, గ్రామ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు చెవుల తిరుపతిరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అప్పల నరసింహపురంలో తీవ్ర విషాదం

## పురుగుల మందు తాగి తండ్రి, కూతురు మృతి, మరో చిన్నారికి వైద్య చికిత్సలు

నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

కనుల ముందు నిలిచిన కలలన్నీ క్షణాల్లో కరిగిపోయాయి. తండ్రి మృతదేహం కళ్లముందే ఉండి కన్నీరు తడి ఆరకముందే ఆఇంట్లో మరో దారుణ విషాదం అలుముకుంది. ఒకవైపు కన్నతండ్రిని కోల్పోయిన బాధ, మరోవైపు



ఆసుపత్రి బెడ్ పై చావు బతుకుల మధ్య పోరాడుతున్న కూతురు, చివరకు రాత్రికి ఆ చిన్నారి ఊపిరి కూడా ఆగిపోయింది. దీంతో అప్పలనరసింహాపురం గ్రామం శోకసంద్రంగా మారింది. ఉదయం తండ్రి, రాత్రికి కూతురు మృత్యు వాతపడ్డారు. తండ్రి శ్రీనివాసరావు, కుమార్తె లాస్య మృతదేహాలు పోస్టుమార్టం అనంతరం గురువారం స్వగ్రామమైన అప్పలనరసింహపురం చేరుకోవడంతో గ్రామమంతా శోకసంద్రంగా మారింది. మృతదేహాలను కడసారి చూసేందుకు బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. మృతదేహాలు



ఇంటి వద్దకు చేరగానే కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. భర్తను, కన్నకూతురిని కోల్పోయిన భార్య లీల కన్నీరుమున్నీరుగా విలపించారు. అప్పల నరసింహపురం గ్రామం శోకసముద్రంగా మారింది. ఇందుకు సంబంధించి గ్రామస్తులు, బంధువులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని అప్పల నరసింహపురం గ్రామానికి చెందిన పుసులూరి శ్రీనివాసరావు (44) తన పిల్లలు లాస్య, నిఖిల్ లకు కూల్ డ్రింక్ లో గడ్డి మందు కలిపి తాగించి తాను తాగినట్లు తెలిసింది. స్థానికులు ముగ్గురిని బుధవారం ఖమ్మం ఆసుపత్రికి తరలించగా కొంత సేపటికి శ్రీనివాసరావు మృతి చెందారు. కాగా, ఖమ్మం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వెంటిలేటర్పై చికిత్స పొందుతు న్న కుమార్తె లాస్య(14) అదే రోజు రాత్రి మృతి చెందినట్లు వారు చెప్పారు. తండ్రి మరణించిన కొద్ది గంటల్లోనే కుమార్తె కూడా మృతిచెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఉదయం భర్త శ్రీనివాసరావును కోల్పోయిన భార్య లీలకు రాత్రికే కన్నకూతురు కూడా దూరమైంది. భర్త మృతిచెందిన విషాదాన్ని జీర్ణించుకునే లోపే కూతురు కూడా మృతిచెందడంతో ఆ తల్లి పరిస్థితి వర్ణనాతీతంగా మారింది. ఒకవైపు భర్తను కోల్పోయిన బాధ, మరోవైపు కన్నకూతురిని కోల్పోయిన గుండెకోత,



ఇంకోవైపు మరో కుమారుడు నిఖిల్ ఆసుపత్రిలో ప్రాణాలతో పోరాడుతున్నాడన్న ఆందోళన చూపరులను కంటనీరు పెట్టించింది. ఒకేరోజు వరుస విషాదాలు తల్లి లాస్య జీవితాన్ని కుదిపేశాయి. కళ్లముందే కుటుంబం ఛిన్నాభిన్నమవుతున్నా ఏం చేయాలో తెలియని నిస్సహాయ స్థితిలో ఆమె ఉండిపోయింది. ఆసుపత్రి ఆవరణలో బంధువుల మూగ రోదనలు ఏ క్షణం ఏ దుర్వార్త వినాల్సి వస్తుందోనన్న భయం నెలకొంది. ఇదే ఘటనలో మరో చిన్నారి, లాస్య తమ్ముడు నిఖిల్ (10) పరిస్థితి కూడా విషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ఒక ప్రముఖ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం నిఖిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలతో పోరాడుతున్నాడు. మృతులు తండ్రి శ్రీనివాసరావు, కూతురు లాస్య మృతదేహాలకు గురువారం సాయంత్రం అంత్యక్రియలు చేసేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిసింది. ఒకే కుటుంబంలో తండ్రి కూతురు గంటల వ్యవధిలోనే మృతి చెందడంతో అప్పల నరసింహపురం గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఈ ఆత్మహత్య ల ఘటనకు కారణమేమిటో తెలియాల్సి ఉంది. పోలీసుల దర్యాప్తులో వాస్తవాలు వెలుగు చూడనున్నాయి.




## జిల్లా కాంగ్రెస్ నేత గువ్వల రామిరెడ్డి మృతి

తల్లాడ సెప్టెంబర్ 17 ప్రభాతవా ర్త



జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యదర్శి గువ్వల రామిరెడ్డి 70 మృతి చెందారు గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు మొదట నుండి కాంగ్రెస్ వాదిగా తన తండ్రి నరసింహారెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించారు రామిరెడ్డికి మాజీ మంత్రులు రాంరెడ్డి వెంకటరెడ్డి సంబాని చంద్రశేఖర్ లు అత్యంత సన్నిహితుడిగా వ్యవహరించారు అలాగే రామిరెడ్డి మండల పరిషత్ కు తొలిసారి జరిగిన ఎన్నికల్లో ఎంపీపీగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి పాలయ్యారు . రామిరెడ్డికి భార్య ఇద్దరు కుమార్తెలు ఓ కుమారుడు ఉన్నారు రామిరెడ్డి మరణంతో తల్లాడ లో విషాదఛాయలు అలుముకున్నాయి హైదరాబాదు నుండి పార్థివ దేహాన్ని శుక్రవారం ఉదయం తరలించి సాయంత్రం అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు

## గంగదేవి పాడు సొసైటీలో విత్తనోత్పత్తి కార్యక్రమం



తల్లాడ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

గంగదేవి పాడు సొసైటీ పరిధిలో తల్లాడ మరియు కృషి విజ్ఞాన కేంద్రం వైరా సహకారంతో విత్తనోత్పత్తి కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వరి పంటలో బ్యాక్టీరియా ఎండాకు తెగు లు లక్షణాలను గమనించడం జరిగింది. దీని నివారణకు రైతులకు మండల ఏఈఓ పవన్ కళ్యాణ్ సొసైటీ సీఈవో మురళి రాంబాబు రైతులు వెంకటేశ్వరరావు సురేష్ పాల్గొన్నారు

## కాంగ్రెస్ నేత అప్పారావు కు మాతృవియోగం

కారేపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



సింగరేణి మండలం మాదారం గ్రామ శాఖ అధ్యక్షులు కిలారి అప్పారావు మాతృమూర్తి కిలారి సుశీల గారు గురువారం వృద్యాప్య కారణాలతో మాదారం గ్రామం లో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, వారి పార్దివదేహాన్ని సందర్శించి పూలమాలతో నీవాళ్ళు అర్పించారు, కుటుంబ సభ్యులకు పరామర్శించి, ఈ దుఃఖ సమయం లో ధైర్యంగా ఉండాలని కోరారు, వారి మరణం పట్ల కాంగ్రెస్ మండల కమిటీ పక్షాన సానుభూతి, సంతాపన్ని తెలిపారు, వారి తోపాటు నీవాళ్ళు అర్పించిన వారిలోమాదారం సర్పంచ్ ఉమా, మాజీ సర్పంచ్ నరేష్, జిల్లా నాయకులు గుగులోత్ భీముడు నాయక్, గుడిపూడి తిరుమల రావు, కడియాల సుధాకర్,, కిలారు అప్పారావు సతీమణి, మండల కాంగ్రెస్ నాయకురాలు కిలారి లక్ష్మి,, కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కల్పిత నాయకుడ్ను పుస్తకంపై చర్యలు తీసుకోవాలి

మధిర, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కు వ్యతిరేకంగా హమారా ప్రసాద్ రచించిన కల్పిత నాయకుడు పుస్తకంపై సమగ్ర విచారణ నిర్వహించి చట్టపరిధిలో చర్యలు చేపట్టాలని మాల మహానాడు నాయకులు మధిర పట్టణ సీఐ దోమల రమేష్ కు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వ్యక్తిత్వం, రాజకీయ జీవితం, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్రపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు, తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయని అన్నారు. హమారా ప్రసాద్ రచించిన కల్పిత నాయకుడ్ను పుస్తకంపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను నిర్ధారించాలని కోరారు. ఫిర్యాదు వార్తలు ఉందన్న చేసిన వారిలో మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు నల్లపు శేఖర్ గండమల ప్రసాద్ ప్రకాష్ రావు వేల్పుల శివ జూపూడి వెంకటేశ్వరరావు అబ్రహం ఆదూరి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన ఆవిష్కరణలు



తల్లాడ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

తల్లాడ మండలం లో ఘనంగా ప్రజా పాలన సందర్భంగా జాతీయ జెండాలు ఆవిష్కరించారు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు స్టేషన్ వద్ద ఎస్సై ఎం వెంకటకృష్ణ వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో ఎండి తాజుద్దీన్ ఆసుపత్రి



వద్ద డాక్టర్ కె ప్రత్యూష అటవీ శాఖ కార్యాలయం వద్ద రేంజర్ ఉమా ట్రాన్స్కో కార్యాలయం వద్ద ఏ ఈ రాయల ప్రసాద్ మల్లారం పంచాయతీలో సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ జెండాల ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ఆర్ శ్రీహరి కృష్ణ ఏపీవో కోటయ్య మల్లారం కార్యదర్శి ఎస్కె సిద్ధిక్ మియా పాల్గొన్నారు

## విద్యుత్ వైర్ల రాపిడితో చెరుకు తోట దగ్ధం

ఏన్కూరు, సెప్టెంబర్ 17: ప్రభాత వార్త :

మండల పరిధిలోని తూతక్క లింగన్నపేట గ్రామానికి చెందిన రైతు ఉప్పెర్ల కృష్ణమూర్తి సాగు చేసిన చెరుకు తోట దగ్ధమై తీవ్ర నష్టం వాటిల్లింది.10 ఎకరాల్లోని చెరుకు పంట పూర్తిగా కాలిపోవడంతో సుమారు రూ.20 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు..రైతు తెలిపిన వివరాల ప్రకారం..చెరుకు తోట మధ్య నుంచి విద్యుత్ వైర్లు వెళ్తున్నాయి.బుధవారం వీచిన బలమైన గాలులకు విద్యుత్ వైర్లు ఒకదానికొకటి రాపిడికి గురికావ డంతో నిప్పురవ్వలు ఎగిసిపడి చెరుకు తోటకు మంటలు అంటుకున్నాయిని రైతు వాపోతున్నాడు.ప్రమాదం జరిగి న వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా వారు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.అయితే తోట కు సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో అగ్నిమాపక వాహనం లోపలికి వెళ్లలేక వెనుదిరిగినట్లు రైతు తెలిపా రు దీంతో మంటలను అదుపులోకి తీసుకురావడం సాధ్యం కాక తోట మొత్తం కాలిపోయిందని వాపోయాడు.ఈఘ టనపై రైతు ఉప్పెర్ల కృష్ణమూర్తి గురువారం విద్యుత్ శాఖ..వ్యవసాయ శాఖ అధికారులతో పాటు పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.సంబంధిత అధికారులు వెంటనే సంఘటనా స్థలాన్ని పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి త గిన నష్టపరిహారం అందించాలని రైతు కోరుతున్నాడు.

## వాగులో పడి ఆటో డ్రైవర్ మృతి

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

మొరెడు వాగులో పడి ఆటో డ్రైవర్ ఎండీ దస్తగిరి పాషా (42) మృతి చెందిన ఘటన గురువారం ఆలస్యంగా వెలుగుచూసింది. పాతకొత్తగూడెంకు చెందిన దస్తగిరి ఈ నెల 13న ఇంటి నుంచి వెళ్లిన అనంతరం తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు గాలిస్తున్న క్రమంలో మొరెడు వాగులో గుర్తుతెలియని మృతదేహం ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి దస్తగిరి పాషాగా గుర్తించారు. కుటుంబ సభ్యుల సమక్షంలో పంచనామా, పోస్టుమార్టం నిర్వహించారు. కుమారుడు షారుక్ ఫిర్యాదు మేరకు వన్టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దస్తగిరికి భార్య రేష్మ, కుమారుడు ఉన్నారు.




# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**భద్రాచలం, సెప్టెంబరు 17(ప్రభాతవార్త):** టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. టీఎన్జీవోస్ సెక్రటరీ గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలోనే కొనసాగిందన్నారు. నిజాం నిరంకుశ పాలన, రజాకారుల దౌర్జన్యాలతో తెలంగాణ ప్రజలు అనేక ఇబ్బందులు, దోపిడీకి గురయ్యారని




పేర్కొన్నారు. ప్రజల విముక్తి కోసం సాగిన పోరాటాల అనంతరం 1948 సెప్టెంబరు 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందన్నారు. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడంలో నాటి భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ పోలో' కీలక ఘట్టంగా నిలిచిందన్నారు. ఈ చారిత్రక పరిణామం కోసం పోరాడిన తెలంగాణ ఉద్యమకారులు, తమ ప్రాణాలను త్యాగం చేసిన పోరాట యోధుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ ట్రెజరర్ వడిగ నరసింహారావు, నీటిపారుదల శాఖ జిల్లా కార్యదర్శి శ్యామల శ్రీనివాస్, పాల్వంచ వెంకటేశ్వరస్వామి ఆలయ ఈఓ రమాదేవి, బాలకృష్ణ, లింగమూర్తి, అంజిబాబు, విజయకుమారి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 17)**



దుమ్ముగూడెం మండలంలో లక్ష్మీ నగరం గ్రామంలో ఉన్న కె రేగుబల్లి వన్ ఆశ్రమ గిరిజన బాలికల వసతి గృహంలో దుమ్ముగూడెం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ రుక్మాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అనారోగ్యంతో ఉన్న విద్యార్థినులకు అవసరమైన చికిత్స అందించారువిద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత సమతుల్య ఆహారం పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు తడి బట్టలు ధరించకుండా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారుఅనంతరం వసతి గృహంలోని వంటశాలను పరిశీలించి ఆహార పదార్థాల పరిశుభ్రత వంటగది శుభ్రత ఆహార భద్రతకు సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారుఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ బాబురావు హెల్త్ అసిస్టెంట్ గంగాధర్ హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సేవే ఉద్యోగ ధర్మం

### సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ

**భద్రాచలం, సెప్టెంబర్ 17(ప్రభాతవార్త):**



ఎందరో మహనీయుల త్యాగాలు, అనేక పోరాటాల స్ఫూర్తితో రాచరిక పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్లో హైదరాబాద్ సంస్థానం విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ తెలిపారు. గురువారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతం, తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలోనే కొనసాగిందన్నారు. నిజాం పాలన, రజాకారుల దౌర్జన్యాల కారణంగా తెలంగాణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ పోలో అనంతరం హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందన్నారు. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కోసం పోరాడిన తెలంగాణ పోరాట యోధుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకోవాలని సూచించారు. ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ప్రభుత్వ సేవలు అందిస్తూ తమ ఉద్యోగ ధర్మాన్ని సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఏఓ భగవాన్‌రెడ్డి, సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని బూర్గంపహాడ్ తహసీల్దార్ కార్యాలయంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కె.ఆర్.కె. ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ప్రజాస్వామ్య విలువలు, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన సూచించారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యాలయ సిబ్బంది జాతీయ గీతాన్ని ఆలపించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజల పోరాటం, త్యాగాలు, ప్రజా భాగస్వామ్యం కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో బూర్గంపహాడ్ సర్పంచ్ మందా నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బెల్లంకొండ వాసుదేవరావు, సారపాక కాంగ్రెస్ నాయకులు తిరుపతి చంటి, పినపాక నియోజకవర్గ ఎస్సీ సెల్ ఇన్‌చార్జ్ కొట్టే అనిల్ కుమార్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకుడు బర్మావత్ రాంబాబు నాయక్, జీపీఓలు ప్రసాద్, వెంకన్న, ఆర్ఐతో పాటు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశ్రీ కళావేదికలో భద్రాద్రి కవులకు గుర్తింపు

**భద్రాచలం, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ సాహితీ సంస్థ శ్రీశ్రీ కళావేదికలో భద్రాచలానికి చెందిన కవులకు కీలక బాధ్యతలు దక్కాయి. నూతనంగా ప్రకటించిన భద్రాద్రి జిల్లా కమిటీలో పలువురు సాహితీవేత్తలను వివిధ పదవులకు ఎంపిక చేశారు. జిల్లా కార్యదర్శిగా బాటనీ లెక్చరర్ అర్జా భిక్షం, సహాయ కార్యదర్శిగా గుమ్మడపు దుర్గాప్రసాద్, మహిళా కార్యదర్శిగా కల్లూరి లక్ష్మీ నరసమ్మను నియమించారు. వీరి నియామకాలను శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ మహిళా అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జాతీయ అధికార ప్రతినిధి వరలక్ష్మి సాయిరాం అధికారికంగా ప్రకటించారు. భద్రాద్రి ప్రాంతంలో సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించడంతో పాటు స్థానిక కవులు, రచయితలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు తెలిపారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన శ్రీశ్రీ కళావేదిక జాతీయ నాయకత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.







## ఏఐ సాధనాలతో అభ్యాసన ఫలితాలు మెరుగుపరచాలి

### డీఎడ్ విద్యార్థినులకు సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ సూచన

**భద్రాచలం, సెప్టెంబర్ 17(ప్రభాతవార్త):**



డీఎడ్ విద్యార్థినులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ అభ్యాసన ఫలితాలను మెరుగుపరుచుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ సూచించారు. బోధనా పద్ధతుల్లో కృత్రిమ మేధ (ఏఐ) సాధనాలను వినియోగించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. గురువారం భద్రాచలంలో సబ్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. తొలుత రాజుపేట కాలనీలో జరుగుతున్న భూ రీసర్వే పనులను పరిశీలించారు. మండల సర్వేయర్లు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశిత హద్దుల ప్రకారం రీసర్వేను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. భూ యజమానులకు, ప్రభుత్వానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం భద్రాచలం పట్టణంలోని డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఎడ్) కళాశాలను సందర్శించారు. తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, వసతి గృహం, మరుగుదొడ్లు, వంటగదిని పరిశీలించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నిర్ణీత సమయానికి నాణ్యమైన ఆహారం అందించాలని కళాశాల నిర్వాహకులకు సూచించారు. విద్యార్థినులు చదువుపై ఎక్కువగా దృష్టి సారించేలా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమస్యలు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనుమతి లేకుండా విద్యార్థినులు బయటకు వెళ్లకుండా చూడాలని, బయటి వ్యక్తులు వసతి గృహంలోకి ప్రవేశించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన సబ్ కలెక్టర్.. ప్రతిరోజూ మెనూ ప్రకారం, నిర్ణీత సమయానికి ఆహారం అందుతున్నదా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు.

**ఓటరు ప్రక్రియపై పరిశీలన :** భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలోని భద్రాచలం మండలంలో కొనసాగుతున్న ఓటర్ల ప్రక్రియను సబ్ కలెక్టర్ పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సహకారం అందిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో డిప్యూటీ సర్వేయర్ ఇన్‌స్పెక్టర్ భాష, సర్వేయర్ గౌతమి, డీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ భవాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం, పారదర్శక పరిపాలనే ప్రజా పాలన ప్రధాన లక్ష్యం

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ**

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 17: (ప్రభాతవార్త)



ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పతాకావిష్కరణ చేశారు. అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగించిన పోరాటంలో విజయం సాధించి, ప్రజాస్వామ్య పాలనకు నాంది పలికిన ఈ చారిత్రక రోజును తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా "ప్రజా పాలన దినోత్సవం"గా నిర్వహిస్తోందన్నారు. ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటమే ప్రజా పాలన ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు, వినతులు, అభ్యర్థనలను సానుభూతితో పరిశీలించి, నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిష్కరించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతని అన్నారు. బాధ్యత, పారదర్శకత, జవాబుదారీతనం, సేవాభావంతో పనిచేయాలని, సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పిస్తూ, అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేయాలని తెలిపారు. ప్రజల సంక్షేమం, సుపరిపాలన, సమర్థవంతమైన సేవలందించేందుకు అందరం మరింత అంకితభావంతో పని చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రాంమూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## అన్ని దానలా కన్నా అన్న దానం మిన్న

**ఇంటిలిజెన్స్ ఎస్పి, రామోజు రమేష్, ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి, అర్బన్ సీఐ భాను ప్రకాష్**

**గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు**

**అగ్రహారం రైల్వే గేట్ వద్ద మహా అన్నదాన కార్యక్రమం**

ఖమ్మం అర్బన్, సెప్టెంబర్ 17(ప్రభాత వార్త )



అన్ని దానలా కన్నా అన్న దానం మిన్న అని ఇంటిలిజెన్స్ ఎస్పి రామోజు రమేష్, ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి,అర్బన్ సీఐ భాను ప్రకాష్ అన్నారు .గురువారం ఖమ్మం అగ్రహారం రైల్వే గేట్ వద్ద శ్రీ లక్ష్మీ ॥ గణపతి ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.తోలుత ఖమ్మం ఇంటిలిజెంట్ ఎస్పీ రామోజీ రమేష్, వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఖమ్మం టౌన్ ఏసిపి ఎస్ వి రమణమూర్తి, ఖానాపురం హావేలీ సిఐ భాను ప్రకాష్ వినాయక మండపం వద్దకు చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం విశిష్ట అతిథులను కమిటీ నిర్వాహకులు బండారు నరసయ్య బసవమ్మ, నల్లి శ్యామ్ శారదలు ప్రత్యేక్నక గా శాలువాలు పూలమాలలతో మెమొంటోలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బండారు ఏడుకొండలు జ్యోతి రామకృష్ణ రేణుక భాస్కర్ వీరకుమారి చింటూ రామకృష్ణ స్థానిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ చికిత్సపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలి

**సోమాజిగూడ యశోద హాస్పిటల్ డాక్టర్ గుత్తా పరిణితి రెడ్డి**

ఖమ్మం వైద్య విభాగం, సెప్టెంబర్ 17(ప్రభాత వార్త )




యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గత 20 సంవత్సరాలగా చిన్న పిల్లలకు క్యాన్సర్ చికిత్స అందించడంలో అనుభవం కలిగిన యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ డాక్టర్ పరిణిత రెడ్డి గుత్తా ( పీడియాట్రిక్ ఆంకాలజీ !! హెమటాలజీ , క్లినికల్ డైరెక్టర్ అండ్ హెచ్ ఒ డి )మాట్లాడుతూ పిల్లలకు వచ్చే క్యాన్సర్ మరియు క్యాన్సర్ చికిత్స పై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు . చిన్నపిల్లలకు క్యాన్సిల్ అనేది అరుదైన విషయం కాకపోతే దీని గురించి అవగాహన చాలా ముఖ్యం . పూర్తిగా నయం అయ్యే అవకాశాలు చాలా మెరుగుగా ఉంటాయి (దాదాపు 80!!) . పుట్టిన నాటి నుండి 18 సంవత్సరాలు వరకు వచ్చే అవకాశాలు ఉంటాయి . చిన్నపిల్లలకు వచ్చే క్యాన్సర్ యొక్క చికిత్స విధానాలు , పెద్దవారికి వచ్చే క్యాన్సర్ లకు చాలా తేడా ఉంటుందని అన్నారు . పిల్లల క్యాన్సర్ చికిత్సలన్నింటిలోనూ శస్త్రచికిత్స , కీమోథెరపీ రేడియేషన్ , టార్గెటెడ్ థెరపీ , ఇమ్యునోథెరపీ మరియు స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంట్ ( ఎముక మజ్జ మార్పిడి ) ఉపయోగిస్తారు . మెరుగైన రిజల్ట్ రావడం కోసం చిన్నపిల్లలకి నిర్దేశించబడిన చిన్నపిల్లల డాక్టర్ క్యాన్సర్ స్పెషలిస్ట్ పర్యవేక్షణలో చికిత్స జరగాలని తెలిపారు . పిల్లల్లో నిరంతరం తగ్గని జ్వరం , రక్తస్రావం , కీళ్ల నొప్పులు , రక్తలేమి , కంతలు , తగ్గని వాంతులు , కొత్తగా మెల్లకన్ను రావడం , రాత్రి వేళలో తగ్గని తలనొప్పి వంటివి లక్షణాలు ఉంటే వెంటనే తల్లిదండ్రులు సంబంధించిన డాక్టర్ ను సంప్రదించవలసిందిగా పేర్కొన్నారు . సెప్టెంబర్ నెల చిల్డ్రన్స్ ఎవర్నెస్ మంత్ కాబట్టి దీంట్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించమని అన్నారు యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ డిప్యూటీ జనరల్ మేనేజర్ అనీష్ కుమార్ తివారి , మేనేజర్లు .బాల కృష్ణ,సాయి రామ్ పాల్గొన్నారు .

## ఖమ్మం కాలువ ఒడ్డు గుంటు మల్లేశ్వర స్వామి ఆలయ దుకాణాలకు వేలం.

ప్రభాతవార్త గాంధీ చౌక్.

ఖమ్మం కాలువ ఒడ్డు గుంటు మల్లేశ్వర స్వామి (శివాలయం) లో ఐదు దుకాణాలకు మరియు, ఒక పూల దుకాణానికి ఈ నెల 25 న (లీజు) వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి చుండూరి. కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు వేలంలో దుకాణాల ఆధారంగా డిపాజిట్లు ఉంటాయని, డిపాజిట్లు ఆలయ పేరు మీద డీడీలు తీయించి కావలసిన వారు వేలంలో పాల్గొనవచ్చు అని తెలియజేశారు. ఇవే కాకుండా కొబ్బరి చిప్పల పోగు చేసుకునే వేలం కూడా నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలు తెలిపారు. ఈ వేలంలో పాల్గొనే వారు 5000 వేల రూపాయల ధరావతు చెల్లించి పాల్గొనాలని, పాట కాల పరిమితి రెండు సంవత్సరాలు ఉంటుందని తెలియజేశారు. ఏ కారణం చేత నైనా పాటలు ఆపుటకు లేదా, వాయిదా వేయుటకు దేవస్థానమునకు అధికారం కలదని, ఈ వేలం పాట దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో నిష్పక్షపాతంగా నిర్వహించబడుతుందని ఇవో తెలియజేశారు

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన వేడుకలు

ఖమ్మం సెప్టెంబర్ 17, ప్రభాత వార్త:

ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ... ఎందరో మహనీయుల త్యాగఫలితం, ఎన్నో పోరాటాల స్ఫూర్తితో రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్ లో విలీనమైన తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవం చారిత్రాత్మకమని అన్నారు. స్వేచ్ఛ కోసం ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల గౌరవం, హక్కులు, సంక్షేమం కాపాడుతూ ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకత, సమానత్వంతో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. త్యాగధనుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి, సంక్షేమం ప్రతి గడపకు చేరేలా తెలంగాణను ప్రగతి పథంలో నడుపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య అధ్యక్షతన తొలితరం తెలంగాణ ఉద్యమకారులు నామవరపు కాంతేశ్వరరావు, అర్వపల్లి సుధాకర్, కొత్తా సీతారాములు, జహీర్ అలీ, సంగేపు వీరభద్రం, మూలగుండ్ల శ్రీహరి, కూతురు వీరన్న, కొండమీది మురళి, గట్టు మోహన్ రావు, పసుపులేటి కృష్ణమూర్తి, బొల్లేపల్లి కోటేశ్వరరావు, పాటి నర్సయ్యలను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, శాసనమండలి మాజీ సభ్యులు బాలసాని లక్షీ ॥నారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా ఆర్టీఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వద్దేబోయిన నరసింహారావు,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు సయ్యద్ గౌస్,దొబ్బల సౌజన్య, వేజండ్ల సాయి కుమార్, బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, విప్లవ కుమార్,జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు తూములూరి లక్షీ ॥ నరసింహారావు, కిలారు అనిల్ కుమార్, బచ్చలకూర నాగరాజు, మూడుముంతల గంగరాజు యాదవ్, కొట్టే రాజశేఖర్,పాటి నర్సయ్య, దామా స్వరూప,జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్,కిలారు వెంకట రమణ, వేల్పుల మురళి, ఖాజా మురళి, ఏలూరి రవికుమార్ నగర కాంగ్రెస్ నాయకులు గద్దం వెంకయ్య,వెంకటరావు నాయక్, రజి భాయ్, కోనేటి నారాయణ,మదూరి సైదారావు,మిల్కీ రాజు,బిక్షపతి రాథోడ్, లాల్ సింగ్,కాశీని శ్రీనివాస్, సుకన్య, బడే మియా, జాని,సందీప్, పంది రాజు గౌడ్, దుర్గ తదితర నాయకులు పాల్గొన్నారు.



## మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ

ఖమ్మం అర్బన్,సెప్టెంబర్ 17(ప్రభాత వార్త )



తెలంగాణ ప్రజా పాలన దినోత్స వాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ, ఖమ్మం చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.1948 సెప్టెంబర్ 17న తెలంగాణలో ప్రజాస్వామ్య పాలనకు నాంది పలికిన చారిత్రాత్మక ఘట్టానికి గుర్తుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా అధికారికంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య విలువలను, స్వేచ్ఛ కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, అర్బన్ డీసీసీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్షీ ॥నారాయణ, రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఆర్టీఏ సభ్యులు గజ్జెలి వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డబోయిన నర్సింహారావు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాల స్ఫూర్తితో రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేయాలి

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్17:**

తెలంగాణ ప్రజల త్యాగాలు, పోరాటాల స్ఫూర్తితో రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు.ఆయన గురువారం ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జీఎం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాం పాలన నుండి విముక్తి కోసం తెలంగాణ ప్రజలు జరిపిన పోరాటాలు, చేసిన త్యాగాల ఫలితంగానే ప్రజల



ఆకాంక్షలు సాకారమయ్యాయని అన్నారు.

రాష్ట్ర ఆర్థిక, పారిశ్రామిక ప్రగతిలో సింగరేణి సంస్థది కీలక పాత్ర అని పేర్కొంటూ, సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచడంతో పాటు భద్రత, పర్యావరణ పరిరక్షణ, సంక్షేమం, నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఉద్యోగులకు సూచించారు. అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి సంస్థను మరిన్ని పురోగతి పథంలో నడిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్వో టూ జీఎం వెంకటరామారావు, ఏజీఎం (ఐఈడి) సిహెచ్. రాంబాబు, ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేష్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు, సిఎంఓఏఐ జనరల్ సెక్రటరీ మదన్ నాయక్, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# మహిళల నైపుణ్యాభివృద్ధికి పెద్ద పీట

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్17:**

మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా స్వావలంబన సాధించాలని, తమ నైపుణ్యాలను ఉపాధి అవకాశాలుగా మలుచుకోవాలని, సింగరేణి సంస్థ మహిళల నైపుణ్యాభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని మణుగూరు ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు దుర్గం సుమతి అన్నారు. ఆమె గురువారం మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని సింగరేణి సేవా సమితి భవనంలో సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వృత్తి శిక్షణ తరగతులను ఏరియా ఏజీఎం (పర్సనల్), అధికార ప్రతినిధి ఎస్. రమేష్ తో కలిసి ప్రారంభించారు. సేవా సమితి అధ్యక్షురాలు మాట్లాడుతూ.. టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్స్ వంటి వృత్తులలో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించి, స్వయం ఉపాధి పొందే అవకాశాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇంటివద్ద నుంచే నిర్వహించగలిగే వృత్తుల్లో శిక్షణ పొందడం ద్వారా ఖాళీ సమయాన్ని అదనపు ఆదాయ మార్గంగా మార్చుకోవచ్చని సూచించారు.



శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన వారికి హైదరాబాద్ ఖాదీ గ్రామోద్యోగ్ మహావిద్యాలయ్ ద్వారా ధ్రువపత్రాలు అందించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు, డీవై.పీఎం బి. శ్యామ్ ప్రసాద్, సేవా సెక్రటరీ షాకీరా, సేవా సమితి సభ్యులు శిక్షణ పొందుతున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కల్లూరులో ఘనంగా కోటి భగవద్గీత మహాయజ్ఞం

**ప్రజాప్రతినిధులు, ప్రముఖులకు భగవద్గీత ప్రతుల పంపిణీ..**

**కల్లూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవా ర్త**

జై హనుమాన్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖికోటి భగవద్గీత మహాయజ్ఞంఖి కార్యక్రమంలో భాగంగా కల్లూరు పట్టణంలో భగవద్గీత ప్రతుల పంపిణీ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా, విస్తృతంగా జరిగింది. కల్లూరు మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్లో మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఆళ్లకుంట నరసింహారావు మరియు స్థానిక కౌన్సిలర్ల సమక్షంలో భగవద్గీత ప్రతులను



అందజేశారు.బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ లక్కనేని రఘు ని కలిసి భగవద్గీత ప్రతిని బహుకరించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు గుమ్మ రామకృష్ణ మరియు పార్టీ నాయకుల సమక్షంలో భగవద్గీత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి హిందువుకు భగవద్గీత అందించడమే మా ముఖ్య లక్ష్యం. సనాతన ధర్మాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. రాబోయే రోజుల్లో జై హనుమాన్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో హిందూ ధర్మ ప్రచారాన్ని మరింత పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ప్రత్యేక వాహనాలను కూడా సిద్ధం చేస్తున్నాం అన్నారు. కోటి భగవద్గీత మహాయజ్ఞం లాంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని బిజెపి కల్లూరు మండల అధ్యక్షుడు గుమ్మా రామకృష్ణ, వివిధ హిందూ సంఘాల నాయకులు మరియు బిజెపి ప్రతినిధులు కొనియాడారు. ఈ సందర్భంగా జై హనుమాన్ సేవా ట్రస్ట్ చైర్మన్ చెవుల నరేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## చిన్నారి చార్లెస్‌కు అండగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా... రూ20 వేలు సహాయం అందించిన డాక్టర్ మట్ట టీం.

**... సత్తుపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవా ర్త**



సత్తుపల్లి పట్టణంలోని14వ వార్డు వాణి విద్యాలయంలో 6వ తరగతి చదువుతున్న చిన్నారి చార్లెస్ క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్ లువెంటనే స్పందించి చిన్నారి కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి వారి సమస్యలను తెలుసుకొని తనకు తెలియజేయాల్సిందిగా సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి కమల్ పాషా ని వెంటనే చిన్నారి వద్దకు పంపించారు. ఎమ్మెల్యే సూచన మేరకు అక్కడికి వెళ్లి కమల్ పాషా మట్టా దయానంద్ టీం చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సాయంగా ..20,000/ ఆర్థిక సహాయాన్ని చిన్నారి చార్లెస్ కుఅందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో చిన్నారి కుటుంబ సభ్యులను ఫోన్‌లో మాట్లాడింది వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే చిన్నారి చికిత్సకు అవసరమైన తక్షణ సహాయం అందిస్తామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

## ఘనంగా మూడవ రోజు కార్యక్రమాలు.

**వేంసూర్,సెప్టెంబర్ 17,ప్రభాతవార్త.**

మండల కేంద్రమైన వేంసూర్ గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో మూడవ రోజు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమాల్లో కంకటి.పాలు బాబు,జయలక్ష్మి దంపతులు,వారి కుమారుడు కంకటి ప్రశాంత్ కుమార్,దివ్య,లావణ్య దంపతులు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు,భక్తులు హాజరై విజయవంతం చేశారు.అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**కల్లూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవా ర్త**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు.ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సబ్‌కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## గణపతి నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి: డీఎస్పీ



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 17**

:మణుగూరు సబ్ డివిజన్ లో గణపతి నిమజ్జన మహోత్సవాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని డీఎస్పీ రవీంద్రా రెడ్డి అన్నారు. ఆయన గురువారంస్థానిక డీ ఎస్పీ కార్యాలయంలో నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన అనంతరం, కొండాయిగూడెం గోదావరి పుష్కర ఘాట్ వద్ద జరుగుతున్న నిమజ్జన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. నిమజ్జన మార్గాలు, ట్రాఫిక్ మళ్లింపు, భారీ బందోబస్తు, విద్యుత్ భద్రత, తాగునీరు, వైద్య సదుపాయాలు మరియు క్రేన్ల ఏర్పాటుపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా సింగరేణి, మున్సిపాలిటీ, విద్యుత్, పంచాయతీ శాఖలతో పాటు స్థానిక జాలర్ల సహాయం తీసుకుంటున్నామని వెల్లడించారు. భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరిస్తూ, నిమజ్జనాన్ని శాంతియుతంగా, సురక్షితంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ పాటి నాగబాబు, ఎస్సై రవూఫ్, తహసీల్దార్ అద్దంకి నరేష్, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, సింగరేణి ఎస్వో శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీకాంత్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మణుగూరులో ప్రజా పాలన దినోత్సవం



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 17:**

మణుగూరు మండలవ్యాప్తంగా గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మణుగూరు డిఎస్పి కార్యాలయంలో డీ ఎస్పీ రవీంద్రారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అలాగే తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీకాంత్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సీఐ పాటి నాగబాబు,ఎంఈఓ స్వర్ణ జ్యోతి, ఎస్సైలు నగేష్ కుమార్, రహుఫ్, పాల్గొన్నారు.

## కల్పిత నాయకుడు పుస్తకాన్ని నిషేధించాలి

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 17:**



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను ని కించపరుస్తూ హమారా ప్రసాద్ రాసిన కల్పిత నాయకుడు పుస్తకాన్ని వెంటనే నిషేధించాలని డిమాండ్ చేస్తూ మాల మహానాడు నాయకులు గురువారం సీఐ పాటి నాగబాబుకు వినతిపత్రం అందజేశారు.అంబేద్కర్ సెంటర్ వద్ద వారు నిరసన తెలిపారు. వేర్పుల నరేష్ మాట్లాడుతూ... పుస్తకంలో అంబేద్కర్ చరిత్రను వక్రీకరిస్తూ దళితుల మనోభావాలను దెబ్బతీసేలా అసత్య ఆరోపణలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ ప్రచురణలను తొలగించి, రచయితపై కేసు నమోదు చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూర్గుల సతీష్, దొడ్డి భద్రయ్య, పప్పుల జాన్, బూర్గుల సంజీవ రావు, చిట్టి సురేష్, దాసరి రవి కుమార్, గుడిగొండ రామకృష్ణ, నీలం పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి బంగారమైతేనే బంగారు తెలంగాణ సాధ్యం

## ఇల్లందు ఏరియా జీఎం

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:**

పూర్వీకుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చాలంటే ముందుగా మన సింగరేణి బంగారంలా అభివృద్ధి చెందాలని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, సింగరేణి సంస్థ ఆదేశానుసారం బుధవారం జనరల్ మేనేజర్ కార్యాలయ ఆవరణలో ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీఎం వి. కృష్ణయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఉద్యోగులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజల అభిప్రాయాలు, ఆశయాలు ప్రతిబింబించేలా ప్రభుత్వ విధానాలు అమలవుతున్నాయని తెలిపారు. ప్రజల పాలన-ప్రజల భాగస్వామ్యం అనే స్ఫూర్తితో నిర్వహించుకునే ప్రజా పాలన దినోత్సవం ప్రతి




ఒక్కరికీ ప్రత్యేకమైన రోజని పేర్కొన్నారు. భారత స్వాతంత్రం కోసం మితవాదులు, అతివాదులు, సబ్బండ వర్గాల ప్రజలు తమ తమ మార్గాల్లో పోరాటాలు చేశారని తెలిపారు. అదేవిధంగా నిజాం సంస్థాన పాలన నుంచి తెలంగాణ ప్రాంతం అనేక పోరాటాల ద్వారా విముక్తి పొందిందన్నారు. అనంతరం ప్రజల ఆకాంక్షలు, త్యాగాలు, పోరాటాల ఫలితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఎందరో మహనీయుల త్యాగాలు, ప్రజల పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లినప్పుడే పూర్వీకుల త్యాగాలకు నిజమైన సార్థకత చేకూరుతుందని జీఎం అన్నారు. సింగరేణి ఉద్యోగులుగా తమకు అప్పగించిన విధులు, బాధ్యతలను అంకితభావంతో, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. సింగరేణి అభివృద్ధి రాష్ట్రంతో పాటు దేశ ఆర్థిక పురోగతికి కూడా దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (ఇ ఎం) లక్ష్మణమూర్తి, డీజీఎం (పర్సనల్) అజ్మీర్ తుకారాం, డీజీఎం (ఐఈడీ) ప్రభాకర్, ఏరియా సేఫ్టీ అధికారి రాందాస్, ఏరియా సర్వే అధికారి రామమూర్తి, ఏరియా పర్చేస్ అధికారి దిలీప్ కుమార్, ఎస్టేట్ అధికారి శివవీర కుమార్, సివిల్ అధికారి వినయ్ సాగర్, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, ఐటీ అధికారి చైతన్య, ఎన్విరాన్‌మెంట్ అధికారి నరసింహారావు, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, సీనియర్ పర్సనల్ అధికారి జి. సుధాకర్‌తో పాటు ఇతర అధికారులు, జీఎం కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన డి.ఎస్.పి

**ఇల్లందు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:**

ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు సబ్‌డివిజన్ పోలీసు కార్యాలయంలో గురువారం డి.ఎస్.పి యు. వెంకన్నబాబు జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసు సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేసి జాతీయ పతాకానికి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి యు. వెంకన్నబాబు మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన



అందించడమే ప్రజా పాలన దినోత్సవం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే సమర్థవంతమైన పాలన సాధ్యమవుతుందని, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పోలీసు శాఖ ప్రజలకు మరింత చేరువగా ఉండి సేవలందించేందుకు నిరంతరం కృషి చేస్తోందని, చట్టాల పట్ల గౌరవం, సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరిలో పెంపొందాలని ఆయన పిలుపునిచ్చారు.

# గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ కృషి మరువలేనిది : హరిప్రియ

## కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**ఇల్లందు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:**

జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇల్లందులో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఇన్‌చార్జి బానోత్ హరిప్రియ నాయక్, బి ఆర్ ఎస్ వ్యవస్థాపక సభ్యుడు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత జేకే కాలనీ వద్దనున్న బి ఆర్ యస్ నియోజకవర్గ కార్యాలయంలో జాతీయ పతాకంతో పాటు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జగదాంబ సెంటర్ తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద జాతీయ పతాకాన్ని, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరిప్రియ నాయక్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ప్రత్యేక ప్రాధాన్యం కలిగిన రోజని పేర్కొన్నారు. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేసుకుంటూ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.





తెలంగాణ ప్రజలు, రైతాంగం సాగించిన పోరాటాలు చరిత్రలో నిలిచిపోయాయని అన్నారు. అనంతరం ఇల్లందు మండలం సుభాష్‌నగర్ గ్రామపంచాయతీ కరెంట్ ఆఫీస్ సెంటర్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. గిరిజనుల అభ్యున్నతికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ గిరిజనుల జనాభా ప్రాతిపదికన ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ 2022లో కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని గుర్తుచేశారు. తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం, మౌలిక వసతుల కల్పన, తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి సదుపాయాల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పోడు భూముల సాగుదారులకు పట్టాలు అందించేందుకు చర్యలు తీసుకున్నానని, గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చామని ఆమె పేర్కొన్నారు. ఇల్లందు నియోజకవర్గంలోని తండాలు గ్రామపంచాయతీలుగా ఏర్పడిన తరువాత అభివృద్ధి కార్యక్రమాలకు మరింత అవకాశం ఏర్పడిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై గిరిజనుల కోసం ప్రకటించిన హామీలు, కార్పొరేషన్లకు నిధుల కేటాయింపుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం ఇప్పటివరకు చేపట్టిన చర్యలపై ప్రజలకు వివరాలు వెల్లడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐకేఎంఎస్ నాయకులు వాల్యా మృతి

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

బద్దు తండా గ్రామానికి చెందిన అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ గ్రామ సీనియర్ నాయకులు సునావత్ వాల్యా మృతి చెందారు తన మరణం అఖిలభారత రైతు కూలీ సంఘం అభివృద్ధికి తీవ్రమైన లోటనీ వాలియా సంఘం అభివృద్ధి కోసం తాను ఎంతో శ్రమించారని భూస్వాముల గుండాలు అరాచకవాదులు రైతుకూలీ ఉద్యమాన్ని అణిచివేయడం కోసం ప్రయత్నిస్తున్న క్రమంలో తాను ముందు ఉండి సంఘాన్ని నిలబెట్టాడని అఖిలభారత రైతుకులి సంఘం టేకులపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు గుగులోతు రామచంద్ భూక్య హర్జ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు వాల్యా చూపిన దారిలో నడిచి సంఘం అభివృద్ధి కోసం పాటుపడడమే వాల్యాకు అర్పించే నిజమైన నివాళి అని వారు అన్నారు. వాల్య పార్థివ దేహం పై అఖిల భారత రైతు కూలి సంఘం సుత్తి కొడవలి గుర్తు గల జెండాను కప్పి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మండల నాయకులు భూక్యా నర్సింగ్ అనంతోజు చంద్ర చారి గ్రామ నాయకులు అమర సింగ్ జబ్బర్ లాల్ పంతులు ఉపసర్పంచ్ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.




# మత్తు పానీయాలపై నిఘా పెంచాలి.



**గుండాల సెప్టెంబరు 17 ప్రభాతవార్త :**

మండలంలోని పోతిరెడ్డిగూడెం, మటంలంక గ్రామాల్లో గురువారం ప్రగతిశీల యువజన సంఘం ( పి వై ఎల్ ) ఆధ్వర్యంలో గుట్కా, ఖైని, గంజాయి డ్రగ్స్ బెల్ట్ షాపుల పై నిఘా ఉంచి అరికట్టాలంటూ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనకు గుండాల మండల అధ్యక్షులు ఊకె శ్రావణ్ అధ్యక్షత వహించగా, జిల్లా అధ్యక్షులు పూనెం మంగయ్య మాట్లాడుతూ మండలంలో యువత మేలుకో, ఆరోగ్యం కాపాడుకో అనే కోణంలో వందేళ్ల జీవితాన్ని 2025 సంవత్సరాలకే అంతం చేసుకుంటున్న గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలను వెంటనే అరికట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో డ్రగ్స్, గంజాయి, మత్తు పానీయాలు పల్లెల్లో బాగా ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గుడుంబా తయారీ స్థావరాలపై సంబంధిత అధికారులు నిఘా ఉంచాలని, అలాగే వైన్స్ షాపుల దగ్గర ఎమ్మార్పీ రేట్లకే మద్యం అందించాలని, బెల్ట్ షాపుల మాఫియాను నిలిపివేయాలని, మండలంలో ఎక్కడబడితే అక్కడ పరిమితికి మించి ఉన్న బెల్ట్ షాపులను తొలగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. యువత మత్తు పదార్థాలకు గుట్కా కైనీలకు బానిసలు అవుతున్నారని వీటిపై పూర్తి అవగాహన కార్యక్రమాలు గ్రామాల్లో నిర్వహించి అరికట్టే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కల్తీ సుదర్శన్. కుంజా నరేష్. పోతిరెడ్డిగూడెం గ్రామ ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ నాయకులు, అధ్యక్ష, కార్యదర్శులు పూనేం చలపతిరావు, వాగబోయిన కృష్ణ, మటంలంక గ్రామ పి వై ఎల్ అధ్యక్ష కార్యదర్శులు కుంజా శేఖర్, వెంకటేశ్వర్లు. గ్రామ కమిటీ సభ్యులు కుంజ రమేష్, కుంజ సత్యం. ఈసం సందీప్, ఆరెం రమేష్, ఊకే శోభన్ బాబు, ఊకే సంపత్ కుమార్, ఆగబోయిన శ్రవణ్ కుమార్. పాల్గొన్నారు.

# బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలి -

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



:సింగరేణి కాలరీస్ ఎయిడెడ్ హైస్కూల్‌లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. ఫుల్ సింగ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడానికి దారితీసిన చారిత్రక పరిణామాలను, తెలంగాణ ప్రాంతం భారతదేశంలో అంతర్భాగంగా మారిన ఘట్టాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. దేశభక్తి కేవలం మాటల్లో కాకుండా బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తించడం ద్వారా చాటాలని అన్నారు. "దేశం నాకు ఏమిచ్చింది?" అనే ఆలోచన కంటే "దేశానికి నేను ఏమి ఇచ్చాను?" అనే భావనతో సేవాభావంతో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఏ. శ్రీనివాసరావు, బి. రవీందర్, బి. వీరన్న, ప్రైమరీ ఇన్‌చార్జి జి. ధనలక్ష్మి, స్కౌట్ మాస్టర్ మహేష్, ఎన్‌సీసీ అధికారి రాజా గౌడ్, చిరంజీవి, కృష్ణవేణి, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# గిరిజన రిజర్వేషన్ల పెంపునకు నాలుగేళ్లు పూర్తి

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**వైరా టౌన్ సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త)**

గిరిజన రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా, వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు పాత తండాలో బంజారా గిరిజనులు, బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు పూలు, పాలతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు వనమా విశ్వేశ్వరరావు, బాణాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బానోత్ చంద్రావతి మాట్లాడుతూ తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలనే గిరిజనుల దీర్ఘకాల డిమాండ్‌ను కేసీఆర్ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రం



ఏర్పడిన అనంతరం తండాలకు గ్రామ పంచాయతీ హోదా కల్పించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని పేర్కొన్నారు. గిరిజన జనాభా ఆధారంగా విద్య, ఉద్యోగ రంగాల్లో అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచినట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో గిరిజనులకు విద్య, ఉద్యోగాల్లో ప్రయోజనాలు లభిస్తున్నాయని అన్నారు. అలాగే పోడు భూములకు పట్టాలు అందించడం, రైతుబంధు ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందించడం, గిరి వికాస్ పథకం కింద బోర్లు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేలా చేసిన ఘనత కూడా కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. లంబాడా కోయ గిరిజనులను సమానంగా గుర్తించి గౌరవించారని అన్నారు. కార్యక్రమంలో బంజారా నాయకులు గుగులోత్ రాము, వంకూడొత్ వీరన్న, బాణోత్ కృష్ణ, గూగులోత్ శివ, కౌన్సిలర్ దొంతేబోయిన వెంకటేశ్వర్లు, లాల్ మహమ్మద్, మిషన్ భగీరథ రాష్ట్ర అధ్యక్షులు మద్దేల రవి, ఆదూరి ప్రేమ్, తిరుపతి శ్రీను, నూకల వాసు, ఏదునూరి శ్రీను, మరికంటి శివ, తడికమళ్ల నాగేశ్వరరావు, గుజ్జర్లపూడి దేవరాజ్, విలాసాగరం నరేష్, పాసంగులపాటి శివ, దామ శ్రీను, లాలాపురం పాషా, వేముల శివకుమార్, మడుపల్లి కృష్ణ, యంద్రాతి గోపాలరావు, పారుపల్లి నాగం, సోమవారం మల్లెపురం, దొంతేబోయిన వెంకటనారాయణ, మాచర్ల శంకర్, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మధ్యతరగతి నిరుపేద కుటుంబాలపై ధరల ప్రభావం

## పేదలకు 200 రోజుల ఉపాధి కల్పించాలి

**కారేపల్లి, సెప్టెంబర్ 17: ప్రభాత వార్త**

రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించి సామాన్య ప్రజలపై భారాన్ని తగ్గించాలని, పేదలకు 200 రోజుల ఉపాధి హామీ పని కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మండల పరిధిలోనిగురువారం బొక్కలతండ గ్రామంలో జరిగిన వ్యవసాయ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ పెరుగుతున్న ధరల కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం చౌక దుకాణాల ద్వారా బియ్యంతో పాటు, మంచి నూనె పప్పు పంచదార చింతపండు గోధుమలు లాంటి



14 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని కోరారు. ఎల్ నోవా ప్రభావంతో వర్షాలు లేక రైతులు పంట పొలాల్లో వ్యవసాయ కార్మికులకు కూలి పనులు దొరకటం లేదని ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేసి ప్రతి కుటుంబానికి 200 రోజుల పని కల్పించాలని, డిమాండ్ చేశారు. కొలతలతో సంబంధం లేకుండా రోజువారీ కూలి రూ 600 చెల్లించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచి పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. ప్రజలపై పెరుగుతున్న ధరల భారాన్ని తగ్గించేందుకు ధరల నియంత్రణ కి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తగినన్ని నిధులు కేటాయించి కూలీలకు నిరంతరం పని కల్పించాలని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు మహిళలకు రూ 2500, భూమిలేని పేదలకు సంవత్సరానికి రూ 12,000, ఆసరా పెన్షన్ల పెంపు కొత్త పెన్షన్ల విడుదల లాంటి వాగ్దానాలు తక్షణ చిత్తశుద్ధితో అమలు చేయాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం జరిగే అసెంబ్లీ సమావేశం లో సంక్షేమ పథకాల అమలుకు నిధులు విడుదల చేయాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ సైదులు మేస్త్రి, బానోత్ శ్రీను, మాలోత్ బాలు, అజ్మీర వినోద్ కుమార్, బావుసింగ్, రాములు, వీరన్న, సక్కుబాయి, సరోజిని, దేవి, శారద, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభకు వైరా కామ్రేడ్స్



**వైరా సెప్టెంబర్ 17 (ప్రభాత వార్త):**

హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న 78వ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభకు వైరా మండలం నుంచి కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం బయలుదేరి వెళ్లారు. మండల కార్యదర్శి యామాల గోపాలరావు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గారపాటి అశోక్ ఆధ్వర్యంలో నాయకులు హైదరాబాద్‌కు పయనమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సాయుధ పోరాట చరిత్రను, త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న ముగింపు సభలో పెద్ద సంఖ్యలో పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకులు బండారుపల్లి రవికుమార్, షేక్ ఇబ్రహీం, ఎల్లబాక రామాచారి, తంబళ్ల భాస్కరరావు, అమర్లపూడి ఆనందరావు తదితరులు బయలుదేరి వెళ్లారు.

# వినాయక నిమగ్న ప్రదేశాన్ని పరిశీలించిన అధికారులు

**వైరా సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త)**

వైరా మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 24 25 తేదీల్లో జరగనున్న వినాయక నిమగ్నాల నేపథ్యంలో పామాయిల్ తోట సమీపంలో ఉన్న సోమవారం నల్లచెరువు ను ను గురువారం వైరా మున్సిపల్ చైర్ పర్సన్



డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణా, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు, ఈ సందర్భంగా నిమగ్ననికి సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు, చెరువును పరిశీలించిన వారిలో మున్సిపల్ కమిషనర్ ఎం రామచంద్రరావు , తహసిల్దార్ సురేష్ బాబు, ఎస్సై పుష్పాల రామారావు, మండల పరిషత్ సూపర్డెంట్ వెంకటేశ్వర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ నాగేశ్వరరావు , ఫైర్ అధికారి శ్రీనివాసరావు, బెనర్జీ నాయకులు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరం శెట్టి సీతారాములు, పమ్మి అశోక్, చెరుకూరి కిరణ్ మున్సిపల్ అధికారులు సుధీర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు




# వైరాలో విశ్వకర్మ జయంతి వేడుకలు



**వైరా సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త):**

విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం పురస్కరించుకొని వైరాలోని జగద్గురు క్షేత్రము నందు విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా విశ్వకర్మ పతాకానికి పూజలు నిర్వహించి అలాగే విశ్వకర్మ భగవానుడికి పూజలు నిర్వహించి విశ్వకర్మ పతాకావిష్కరణ చేశారు అనంతరం తీర్థప్రసాదములు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో వైరా పట్టణం మరియు పరిసర గ్రామాల మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈరోజు ప్రపంచవ్యాప్తంగా గుర్తులు ఏర్పడిన రోజుగా నిజమైన కార్మిక దినోత్సవం గా జరుపుకుంటున్నారు

# గణేష్ నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు



**కారేపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామంలో గణపతి నిమర్జనాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నారు . . గ్రామ సర్పంచ్ బానోత్ హీరాలాల్ ఆధ్వర్యంలో ఉసిరికాయలపల్లి ,పోలంపల్లి ,ఇల్లందుచుట్టుపక్కల గ్రామాల నుండి గణపతి నిమర్జనానికి వచ్చే భక్తులకు అనువుగా బొడ్రాస్ కుంటల్లో లైట్లను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో గణనాథుడిని పూజించి, శాంతియుత వాతావరణంలో నిమర్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని కోరారు. నిమజ్జనం జరిగే రోజున కమిటీ సభ్యులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెండ్ర అనిల్, వార్డు సభ్యులు నాగేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**కారేపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం సింగరేణి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్లు జెండా ఆవిష్కరించారు. కారేపల్లి లో ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో భూక్య పద్మ ఎమ్మార్వో కార్యాలయం ముందు ఎమ్మార్వో ఓరుగంటి వెంకటేశ్వర్లు మండల విద్యాశాఖ కార్యాలయం నందు ఎంఈఓ జయరాజ్ స్థానిక పోలీస్ స్టేషన్ నందు సీఐ ఎన్ సాగర్ ఎస్సై బైరు గోపి జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిధిలోని 41 పంచాయతీల్లో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులువార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.




# తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచానికే ఆదర్శం

## సిపిఐ జిల్లా నాయకులు నరసింహారావు



సత్తుపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

భూమికోసం భుక్తి కోసం పీడిత జన విముక్తి కోసం దున్నేవాడికే భూమి కావాలని నైజాం నవాబుకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచానికి ఆదర్శం అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవం సందర్భంగా యాతాల కుంటలో కొరస జోగయ్య కొరస పెంటముల స్థూపాల వద్దగురువారం నివాళులర్పించిన అనంతరం సింగ్ నరసింహారావు మాట్లాడుతూ నైజాం నవాబు ఆగడాలకే, జమీందారులు జాగిర్దారులు ఆగడాలకు వ్యతిరేకంగా 1948 సెప్టెంబర్ 17వ తేదీన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ముగ్ధ మోహిద్దీన్, నాయకత్వన ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాటం బాంచన్ దొర నీ కాళ్ళు మొక్కుతా అన్న వారి చేత బంధాలు పట్టించి సాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, బందగీ లాంటి సామాన్యుల సైతం సెడులుగా మార్చిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి సాధ్యమైందని నాటి పోరాట చరిత్రను హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరించినందుకు మతోన్మాదులు మనువాదులు బిజెపి పార్టీ ప్రభుత్వాలు మతాల మధ్య పోరాటంగా స్త్రీ గురించి ప్రజల మధ్య శిక్ష పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వారి పట్ల తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండి వారిని తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, తోట రామాంజనేయులు, ఏఐటీ యు సీ జిల్లా కార్యదర్శి వేము రాంబాబు, సిపిఐ మండల కార్యదర్శి తడకమళ్ళ యోబు, కొరస వెంకటమ్మ ,మాధవి, ప్రభాకర్, బూచమ్మ, వెంకటేశ్వర్లు, శ్రీదేవి, ప్రసాదు ,వందు, తదితరులు పాల్గొన్నారు.

# కాకర్ల పల్లిలో విమోచన దినోత్సవ వేడుకలు

## విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేసిన సర్పంచ్

సత్తుపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



తెలంగాణ విమోచన దినోత్సవం ( ప్రజాపాలన దినోత్సవం) సందర్భంగా మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం, రైతు వేదిక, జిల్లా పరిషత్ హై స్కూల్లో, పలువోట్ల గ్రామ సర్పంచ్ పొదిలి మారేశ్వరరావు గురువారం జెండా ఎగరవేశారు. 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ సంస్థానం నిజాం పాలన నుండి విముక్తి పొంది భారత యూనియన్ లో విలీనం అయిందని సర్పంచ్ మారేశ్వరరావు అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్లో ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్‌లను సర్పంచ్ పొదిలి మారేశ్వరావు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాధాకృష్ణ ఎంఈఓ నక్క రాజేశ్వరరావు, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, గ్రామ దీపికలు, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి పొంగులేటి పెద్దన్నపాత్ర

కల్లూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



బత్తులపల్లి గ్రామానికి చెందిన బొల్లెపోగు గురవయ్య కి 5 రోజుల క్రితం రోడ్డు ప్రమాదం జరిగింది. అతన్ని ఖమ్మం లోని ప్రైవేట్ హాస్పిటల్ లో ఉంచగా పరిస్థితి విషమంగా ఉండటం తో బత్తులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి విషయం తెలిపారు. విషయం తెలుసుకున్న శ్రీనన్న వెంటనే నిమ్స్ హాస్పిటల్ లో వెంటిలేటర్ బెడ్ ఏర్పాటు చేపించి, నిమ్స్ హాస్పిటల్ లో చేర్పించి ఆపరేషన్ కి అవసరమైన 2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయలు) ఎల్వోసీ ని స్వయానా మంత్రి పిఎ హాస్పిటల్ కి వచ్చి మాకు ఏర్పాటు చేశారు. మాకు ఇంతలా సహకరించిన మా గ్రామ కాంగ్రెస్ నాయకులు లక్కిరెడ్డి ఏసురెడ్డి , పొదిల వెంకటేశ్వర్లు, జంగా పిచ్చిరెడ్డి, గ్రామ సర్పంచ్ గుగులోత్ ఉమారాణి నాగరాజు, కొర్రా నరసింహ లకు ఒబ్బిరెడ్డి మల్లేష్ రెడ్డి కి, మంచాల వెంకట్, గ్రామ కాంగ్రెస్ నాయకులకు బొల్లెపోగు గురవయ్య భార్య కన్నీటితో నమస్కారం చేశారు.

# సత్తుపల్లిలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

## మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగరవేసిన చైర్పర్సన్

సత్తుపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

తెలంగాణ విమోచన దినోత్సవం (ప్రజాపాలన దినోత్సవం) సందర్భంగా సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం తోపాటు పలుచోట్ల, జాతీయ జెండాను చైర్పర్సన్ మహమ్మద్ రెహ్నా కమల్ పాషా పాల్గొని ఆవిష్కరించారు. 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ సంస్థానం నిజాం పాలన నుండి విముక్తి పొందే భారత యూనియన్ లో విలీనం అయిన సందర్భంగా ఈ విమోచన దినోత్సవ వేడుకలుజరుపుకుంటున్నామని చైర్పర్సన్ రెహానా కమలపాషా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కే నరసింహ, ఏ ఈ సురేష్, డిసిసిబి డైరెక్టర్ చల్లగొల్ల కృష్ణయ్య, కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, తోట సుజలా రాణి, వీరివాడ అపర్ణ నాగభూషణం, తదితర కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మహమ్మద్ కమల్ పాషా, పలువురు హాజరైన వారిలో ఉన్నారు.



# వికసిత్ భారత్ సంకల్పంతో “లండన్‌లో“ ఆశీర్వాద దీపం వెలిగించిన నంబూరి

సత్తుపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్నిపురస్కరించుకుని నిర్వహిస్తున్న "సేవా సంకల్ప అభియాన్"లో భాగంగా, 2047 నాటికి వికసిత్ భారత్ సాధించాలనే సమిష్టి సంకల్పానికి ప్రతీకగా లండన్‌లోని మురుగన్ ఆలయంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నంబూరిరామలింగేశ్వరరావు గురువారం ఆశీర్వాద దీపం వెలిగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ ప్రగతిని ధ్యేయంగా చేసుకుని, భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న నిరంతర ప్రజాసేవకు కృతజ్ఞతగా ఈ ఆశీర్వాద దీపాన్ని వెలిగించినట్లు తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ పాతికేళ్ల ప్రజాసేవకు కృతజ్ఞతగా, ఆయన జన్మదినమైన సెప్టెంబర్ 17న సాయంత్రం 7 గంటలకు దేశవ్యాప్తంగా ప్రతి ఇంటా ఆశీర్వాద దీపం వెలిగించాలని నంబూరి రామలింగేశ్వర రావు పిలుపునిచ్చారు.భారతదేశంతో పాటు విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై, దేశ ప్రగతి, ప్రజల సంక్షేమం, 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణం కోసం తమ సంకల్పాన్ని చాటాలని కోరారు.

# రామానగరంలో ఘనంగా పోషణ మాస ఉత్సవాలు

సత్తుపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



సత్తుపల్లి అంగనవాడి ప్రాజెక్టు పరిధిలోని అయ్యగారి పేట సర్కిల్ పరిధిలో రామానగరం గ్రామంలో సర్కిల్ సూపర్వైజర్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో పోషణ మాస ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన పోషణ మాస ఉత్సవాల్లో భాగంగా ముందుగా గర్భిణీ మహిళలు,తల్లులు, కిషోర్ బాలికల చేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు అందిస్తున్న బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని గర్భిణీలు తల్లులు ఉపయోగించుకోవాలని సూపర్వైజర్ మహాలక్ష్మి సూచించారు. ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రంలో ఒక పూట అందించే భోజనం, పోషకాహార పదార్థాలను వినియోగించు కొని రక్తహీనతలు లేకుండా కాపాడుకోవాలని గర్భిణీలకు, తల్లులు, కిషోర్ బాలికలను, సూపర్వైజర్ మహాలక్ష్మి సూచించారు. ప్రస్తుతం సీజన్లో జ్వరాలు తగలకుండా పరిసరాలు పరిశుభ్రంగాఉంచుకోని ఆరోగ్యవంతంగా ఉండాలని సూపర్వైజర్ కోరారు. అనంతరం పలువురిగర్భిణీమహిళలకు ఈ సందర్భంగా ఘనంగా కేంద్రంలో శ్రీమంతాలు నిర్వహించడం జరిగింది. హెచ్ వి శారా రాణి, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, హాజరయ్యారు.

# బ్లడ్ క్యాన్సర్ చిన్నారికి ఆర్థిక సహాయం

## మానవత్వం చాటుకున్న ఎన్ఆర్ఐ నిఖిల్

సత్తుపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



సత్తుపల్లికి చెందిన చిన్నారి ఛార్లెస్ ఫిన్నీబ్లడ్ క్యాన్సర్‌తో పోరాడుతున్న విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న అమెరికాలోని డల్లాస్‌లో నివాసం ఉంటున్న సత్తుపల్లి కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చల్లగుళ్ల నరసింహారావు కుమారుడు చల్లగుళ్ల నిఖిల్ వెంటనే స్పందించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు సమక్షంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, బాధిత కుటుంబానికి గురువారంపదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీసత్తుపల్లి చిన్నారి పరిస్థితిని తెలుసుకుని వెంటనే స్పందించడం నిఖిల్ మానవత్వానికినిదర్శనం.ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి, వైద్య చికిత్సకు ఆర్థిక చేయూత అందించడం నిజమైన మానవత్వానికి ప్రతీక అవసరమైన సమయంలో అందించే ప్రతి సహాయం బాధిత కుటుంబానికి ఎంతో విలువైనదే.చిన్నారి ఛార్లెస్ ఫిన్నీ త్వరగా కోలుకోవాలని మనసారా కోరుకుందాం.

# పేకాట స్థావరంపై కొరడా ఝుళిపించిన వీఎం బంజర్ పోలీసులు

పెనుబల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

పేకాట స్థావరంపై వీఎం బంజర్ పోలీసులు కొరడా ఝుళిపించారు. పెనుబల్లి మండలం బయన్న గూడెం గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం తెలుసుకొని గురువారం ఎస్సై షాకీర్ తన సిబ్బందితో పేకాట స్థావరంపై మెరుపు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 11 మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 2, 120 రూపాయల నగదు, మూడు బైకులు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. వారిపై ఎస్సై షాకీర్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పేకాట, కోడి పందాలు, గంజాయి వినియోగం, ఇతర అసాంఘిక చర్యలు చేపట్టే వారిపై పోలీసు నిఘా ఉంటుందని అట్టివారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్ట పరమైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని వీఎం బంజర పోలీస్ స్టేషన్ పరిధిలో చట్ట వ్యతిరేక చర్యలకు తావు లేదని ఎస్సై షాకీర్ హెచ్చరించారు.

# బిఆర్ఎస్ హయాంలోనే గిరిజనుల సంక్షేమానికి పెద్ద పీట

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లోనే గిరిజనుల సంక్షేమానికి పెద్ద పేట వేశారని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. తెలంగాణ విమోచన దినోత్సవంను పురస్కరించుకుని గురువారం అజయ్ తండా, తిరుమలాపురం గ్రామాల నందు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి చిత్రపటాలకు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు



ఉన్నం బ్రహ్మయ్య పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం హయాం లోనే గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా అభివృద్ధి చేసిందని ఆయన చెప్పారు. గిరిజనుల రిజర్వేషన్ను 6 నుంచి 10 శాతానికి పెంచి, వారి హక్కుల రక్షణ కోసం పాటుపడిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోనాయిగూడెం గ్రామ సర్పంచ్ కోటి సైదారెడ్డి తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్, అజయ్ తండా మాజీ సర్పంచ్ బానోత్ పార్వతి, శంకర్, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం నేత తుమ్మల సురేష్ కాంగ్రెస్‌లో చేరిక

### మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎం.వి.పాలెం మాజీ సర్పంచ్

**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త:**

సీపీఎం నేత, ఖమ్మం రూరల్ మండలం ఎం.వి.పాలెం గ్రామ మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సురేష్‌కు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,



సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించినట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు .సీపీఎం నుంచి కాంగ్రెస్‌లోకి తుమ్మల సురేష్ చేరికతో ఎం.వి.పాలెం గ్రామంలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఆయనతో పాటు పలువురు అనుచరులు, స్థానిక నాయకులు కాంగ్రెస్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేందుకు ముందుకు వచ్చినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరి హరినాథ్‌బాబు, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోట వీరభద్రం, ఖమ్మం మార్కెట్ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మద్ది వీరారెడ్డి, మద్ది కిషోర్‌రెడ్డి, సర్పంచ్ కుమ్మరి అంబేద్కర్, సర్పంచ్ పాపా నాయక్, ప్రతాపనేని రఘు, గుండు నాగేశ్వరరావు, బుర్ర రాజేష్, టీం పొంగులేటి పీఎస్ఆర్ సోషల్ మీడియా వారియర్ ఆరెంపుల బద్రిసాయి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం గ్రామశాఖ అధ్యక్షుడు కాంగ్రెస్‌లో చేరిక

### మంత్రి పొంగులేటి సమక్షంలో కండువా కప్పుకున్న ఏర్పుల

**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త:**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు జలంగం నగర్‌కు చెందిన సీపీఎం గ్రామశాఖ అధ్యక్షుడు, మాజీ వార్డు మెంబర్ ఏర్పుల శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. యువజన నాయకుడు బోయిన సాయి ఆధ్వర్యంలో గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శ్రీనివాసరావును పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించినట్లు పేర్కొన్నారు. సీపీఎం గ్రామశాఖ అధ్యక్షుడిగా పనిచేసిన ఏర్పుల శ్రీనివాసరావు కాంగ్రెస్‌లో చేరడంతో 4వ వార్డు జలంగం నగర్‌లో పార్టీకి మరింత బలం చేకూరుతుందని స్థానిక కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న



అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై శ్రీనివాసరావు పార్టీలో చేరినట్లు తెలిపారు. యువజన నాయకుడు బోయిన సాయి ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరిక కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బొర్రా రాజశేఖర్, జిల్లా నాయకులు అజ్మీర అశోక్ నాయక్, తోట చిన్నవెంకటరెడ్డి, కౌన్సిలర్ కడవ నవీన్, వెంపటి రవి, 4వ వార్డు నాయకులు బోయిన సంగయ్య, షేక్ అబ్దుల్, గున్నాల శ్రీనివాస్, మహంకాళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడించారు. గురువారం బోదులబండ ప్రభుత్వ పాఠశాల నందు మండల స్థాయి క్రీడలను నిర్వహించారు. పీఎంఆర్ ట్రస్టు వారి సహకారంతో ఏర్పాటు చేసిన క్రీడలను ఎంపీడీవో యం.యర్రయ్య ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి ఆయన కబడ్డీ ఆడి క్రీడాకారులను ప్రోత్సాహించారు. కబడ్డీ, ఖోఖో,



వాలీబాల్ పోటీలు రసవత్తరంగా సాగాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో యం.యర్రయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే విద్యార్థులు క్రీడలు నేర్చుకోవాలని అని చెప్పారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడాకారులు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడలకు కూడ, ప్రత్యేక సమయం ను కేటాయించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహశీల్దార్ పి.రాంప్రసాద్, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, బోదులబండ గ్రామ సర్పంచ్ కట్టెకోల నాగార్జున, క్రీడల ఆర్గనైజింగ్ కార్యదర్శి డి.రామకృష్ణ, కన్వీనర్ నిర్మలకుమారి, యూత్ ప్రతినిధి అనంతు నాగేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

ప్రజా పాలన దినోత్సవ వేడుకలు గురువారం నేలకొండపల్లి మండలం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం లోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల పై జాతీయ జెండాలను ఘనంగా ఎగురవేశారు. నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ పి. రాంప్రసాద్, స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో యం.యర్రయ్య, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు మార్కెట్ కార్యదర్శి వి.నాగేశ్వరి, నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, నాచేపల్లి పిఎసిఎస్ నందు చైర్మన్ తన్నీరు సత్యనారాయణ, చెన్నారం పిఎసిఎస్ నందు వందనపు చైర్మన్ నాగేశ్వరరావులు జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాల నందు జాతీయ జెండాలను ఎగురవేశారు.




# ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :**




ఏలినీనో ప్రభావం వలన వర్షాలు కురవక రైతుల దగ్గర ఎ ని లేకపోవడంతో క ా లీ ల ు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద కూలీలందరికీ పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.వి.రామిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నేలకొండపల్లి లోని రావెళ్ల భవన్ నందు తెలంగా ణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం దుగ్గి నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.వి.రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో పేద ప్రజలు కూలి కావాలని అడుగుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ పథకం కింద కేవలం ఫాం పాండ్ ( నీటి చెలిమలు )ల కింద మాత్రమే పని కల్పిస్తామనటం రాష్ట్ర ప్రభుత్వం పేదల నోట్లో మట్టి కొట్టడమేనని ఆయన దుయ్యబట్టారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల బాధ్యులు గ్రామాలలో ఉపాధి హామీ పనుల కోసం దరఖాస్తులు పెట్టించాలని, పని కల్పించే వరకు గ్రామ పంచాయతీలలో ఆందోళన నిర్వహించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు షేక్. మహమూద్, ఎడవల్లి సైదమ్మ, నెలపాటి జ్యోతి, అంగడాల వెంకటప్పయ్య, సంపటి నాగేశ్వరరావు, సామాల మల్లికార్జునరావు, ధీరావత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నేలకొండపల్లి నందు మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటం వద్ద బర్త్ డే కేకును బిజెపి నాయకులు కట్ చేసి అందరికీ పంచారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బిజెపి నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గం సభ్యులు చావా కిరణ్ కుమార్, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్. షరీపుద్దీన్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి లింగనబోయిన వెంకటేశ్వర్లు, మండల బిజెపి నాయకులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, సూరేపల్లి జ్ఞానరత్నం, పురాణం దివాకర్, కొండ హర్షవర్ధన్, కందరబోయిన వెంకటరమణ, సూరేపల్లి అనసూర్య, తుపాకుల సంజన, రాయల మురళీకృష్ణ, పిట్టల సూరిబాబు, గోపీ పాల్గొన్నారు.

# పశు సంపదతో ఆర్థిక స్వాలంభన సాధించాలి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

పశు సంపదతో రైతులు ఆర్థిక స్వాలంభన సాధించాలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కోర్లకుంట్ల నాగేశ్వరరావు వెల్లడించారు. గురువారం రాయగూడెం గ్రామంలో పశు వైద్య శిభిరంను నిర్వహించారు. పశువులకు నట్టల నివారణ మందు ను పంపిణీ చేశారు. కొర్లకుంట మాట్లాడుతూ రైతులు పాడి పరిశ్రమను పెంపోందించేందుకు ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందాలని సూచించారు. మేలు జాతి పశువుల ద్వారా రైతులు ఆర్థికంగా నిలబడతారని అన్నారు. పశు వైద్యుల సలహాల మేరకు జీవాల పెంపకం పై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏడీ శ్రీనివాసరావు, సర్పంచ్ బోయిన వేణు, ఉపసర్పంచ్ సూరేపల్లి ప్రేమ్ కుమార్, ఇరగదిండ్ల నాగరాజు, కాళంగి వీరబాబు, మేకల మాధవి, తీగ హనుమంతరావు, లింగన్న, బోయిన కొండలు, వేణు పాల్గొన్నారు.

# ప్రజాపాలనతో భద్రాద్రి సమగ్రాభివృద్ధి

**రైతు, మహిళ, యువత సంక్షేమమే లక్ష్యం**

**జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాం**

**ప్రజాపాలన దినోత్సవంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా తెలంగాణ పోరాట యోధులు, అమరవీరులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఘన నివాళులు అర్పించారు. 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన రోజని, హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన ఈ చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విలేకరులతో మంత్రి మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు మరింత చేరువైన పాలన అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్ యమన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత, అట్టడుగు వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆరు గ్యారంటీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజలకు ఆర్థిక, సామాజిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు.

### సంక్షేమ పథకాలతో ప్రజలకు అండగా..

మహాలక్షి ్మ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, రైతుభరోసా, రైతుబీమా, పంట రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రయోజనం కల్పిస్తున్నామని మంత్రి వివరించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచిత వైద్య సేవలు అందుతున్నాయని చెప్పారు.

### భద్రాద్రికి ప్రత్యేక ప్రాధాన్యత

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను కేవలం పరిశ్రమల జిల్లాగా కాకుండా వ్యవసాయం, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, వైద్యం, ఆదివాసీ సంక్షేమం రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లాలో జాతీయ రహదారుల అనుసంధానం పెంచుతూ వ్యవసాయం, పరిశ్రమలు, వ్యాపారం, పర్యాటక రంగాలకు కొత్త అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.

### సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట

సీతారామ ఎత్తిపోతల పథకం పనులు పూర్తయ్యాయని, ఏన్కూర్ లింక్ కెనాల్ ద్వారా నాగార్జునసాగర్ ఆయకట్టుకు నీటిని విడుదల చేశామని మంత్రి తెలిపారు. జిల్లాలో కొత్త ఆయకట్టు, ఆయకట్టు స్థిరీకరణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ పూర్తయిందని, పర్యావరణ అనుమతుల ప్రక్రియ కొనసాగుతోందన్నారు. అశ్వాపురం మండలం మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

### గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుకు ముందడుగు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసిందని మంత్రి తెలిపారు. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సాంకేతిక నిపుణుల బృందం ప్రతిపాదిత ప్రాంతాలను పరిశీలించిందని, ఫీజిబిలిటీ రిపోర్టు ఆధారంగా తదుపరి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. విమానాశ్రయం ఏర్పాటుతో జిల్లాలో పారిశ్రామిక, వాణిజ్య, వ్యవసాయ, పర్యాటక రంగాలకు మరింత ఊతం లభిస్తుందన్నారు.

### భద్రాచలం అభివృద్ధికి రూ.351 కోట్లు

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. భక్తులకు మెరుగైన వసతుల కల్పనకు రూ.351 కోట్లతో తొలి దశ అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. రైల్వే, రహదారి అనుసంధానంతో భద్రాచలం, పాపికొండలు, కిన్నెరసాని ప్రాంతాల పర్యాటక అభివృద్ధికి మరింత అవకాశాలు ఏర్పడతాయని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, మీడియా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దవచ్చని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రజాపాలన ఫలాలు చిట్టచివరి అర్హుడి ఇంటి గడపకు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# గ్రామాల్లో మూలనబడ్డ" ఆర్ ఓ ప్లాంట్స్"

**దాహం దాహం అంటున్న ప్రజలు**

**లక్షలాది రూపాయలు ప్రజాధనం వృథా**

**పట్టించుకోని సింగరేణి యాజమాన్యం**





**సత్తుపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

వెనుకటికి ఓ సామెత ఉండేదిరాజుల సొమ్ము రాళ్ళ పాలు అయినట్లు, ప్రజల సొమ్ము గంగలో పోసిన పన్నీర్ల ఉంది సింగరేణి సౌజన్యంతో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి గ్రామాల్లో వేసిన ఆర్ఓ ప్లాంట్లు ( రివర్స్ ఆస్మోసిస్) తీరు, పనికిరాకుండా మూలన పడటంతో ప్రజలు సింగరేణి సంస్థ పై దుమ్మెత్తి పోస్తున్నారు. వివరాల్లోకెళ్తే సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని ప్రభావిత గ్రామాల పరిధిలోని ప్రజలకు శుద్ధిచేసిన స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని లక్ష ్యంతో సింగరేణి సౌజన్యంతో లక్ష కాదు రెండు లక్షల అంతకన్నా కాదు దాదాపు కోటి 40 లక్షల రూపాయల అంచనా తో 14 ఆర్వో ప్లాంట్స్ ( రివర్స్ ఆస్మోసిస్) గ్రామాల్లో త్రాగునీటి కోసం ఏర్పాటు చేసినప్పటికీ వీటిలో ఏ ఒక్క ఆరో ఓ ప్లాంట్లు పనిచేయకుండా మూల పడ్డాయని ఆయా గ్రామ ప్రజల నుంచి ఆరోపణలువెల్లువెత్తుతున్నాయి. గ్రామపంచాయతీ సర్పంచులు ఎన్నికల కాని సమయంలో ఈ ఆర్ ఓ ప్లాంట్లు గ్రామాల్లో హడావుడిగా వేసి క్వాలిటీ మెటీరియల్ వాడకుండానాసిరకం మెటీరియల్ పెట్టి కాంట్రాక్టర్ ,అధికారులు జేబులు నింపుకున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్లాంట్ ప్రారంభించిన దగ్గర్నుంచి ఏమి మరమ్మత్తు వచ్చినా సంబంధిత కాంట్రాక్టర్ ఏడాది లోపల చేసి అప్ప చెప్పాల్సిన బాధ్యత ఉంది. ఆనాడు సర్పంచ్ ఎన్నికలు ఏడాదిపాటు పెండింగ్ ఉండటంతో ఈ పుణ్యకాలం కాస్త కాంట్రాక్టర్కు కలిసి వచ్చింది. ప్లాంట్ పనిచేయకపోయినా నాకు సంబంధం లేదని నా గ్రేస్ పిరుడు అయిపోయిందని కాంట్రాక్టర్ చేతులెత్తేశాడు. సింగరేణి సంస్థ గ్రామాల్లో నివసించే ప్రజలకు శుద్ధిచేసిన మంచి నీటిని అందించాలని గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఒక్కో ఆరో ఓ ప్లాంట్ కు దాదాపు తొమ్మిది లక్షల నుంచి 10 లక్షల వరకు ఖర్చు చేసి నిర్మించారు. ఇట్టి ఆరో ఓ ప్లాంట్లు ఆర్భాటంగా సింగరేణి సంస్థ ప్రారంభించి నప్పటికి అతి తక్కువ రోజులు పనిచేసే మరమ్మత్తులకు గురైందని, గ్రామపంచాయతీల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఆరో ఓ ప్లాంట్లుదాదాపు రెండు, మూడేళ్ల నుంచి పనిచేయకుండా గ్రామాల్లోఆర్వో ప్లాంట్లు దర్శనమిస్తూ అలంకారప్రాయంగా ఉన్నాయని, మరమ్మత్తుల కోసం ఎన్నిసార్లు సింగరేణి అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని గ్రామపంచా యతీ ల నుండి ఆరోపణలు వస్తున్నాయి. ప్రజలకు శుద్ధి చేసిన నీరు ఇవ్వాలని ఆర్ ఓ ప్లాంట్లు... సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలకు శుద్ధి చేసిన స్వచ్ఛమైన మంచినీరు అందించి ఆరోగ్యం అంతగా ఉండాలని సింగరేణి సౌజన్యంతో ఈ గ్రామాల్లో దాదాపు 14 ఆర్ఓ ప్లాంట్లు (రివర్స్ ఆస్మోసిస్) ఏర్పాటు చేసింది. కిష్టారం గ్రామంలో మూడు ఆర్ ఓ ప్లాంట్లు, చెరుకుపల్లి గ్రామంలో ఒకటే, సత్తుపల్లి మున్సిపాలిటీలో,విరాట్ నగర్, ద్వారకాపురి, ఎన్టీఆర్ నగర్, కొమ్మేపల్లి (ఆర్ అండ్ ఆర్),సింగరేణి పివిఎన్ కాలనీ లో, ఒక్కొక్క ఆరో ఓ ప్లాంట్ చొప్పున ఏర్పాటు చేశారు. మండలంలో రేజర్ల లో రెండు ప్లాంట్లు, కొత్తూ రు, గౌరి గూడెం, కాకర్లపల్లి, గ్రామాల్లో ఒక్కొక్క టి చొప్పున ఆర్ ఓ ప్లాంట్లు ఏర్పాటు చేశారు. ఒక్కో ప్లాంట్ దాదాపు తొమ్మిది లక్షలు నుండి పది లక్షల వరకు వ్యయంతో సింగరేణి సంస్థ ఏర్పాటు చేసినప్పటికీ వీటిలో ప్రారంభ దశలో కొన్ని రోజులు పనిచేశాయ తప్ప ప్రస్తుతం మూలన పడి పనికిరాకుండా ఉన్నాయని, సింగ రేణి ఏ లక్ష ్యంతో అయితే ఏర్పాటు చేసిందో ఆ లక్ష ్యం నెరవేరక మూల పడి మోటార్లు సైతం తుప్పు పట్టి ఎందుకు పనికి రాకుండాఉన్నాయని అయా గ్రామ పంచాయతీల నుంచిఆరోపణలు వస్తున్నాయి. ఈ ఆరో ఓ ప్లాంట్ల పనితీరును బట్టి అందుకే పై సామెతను వాడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### సింగరేణి జిఎం వివరణ....

గ్రామాల్లో పని చేయకుండా నిరుపయోగంగా ఉన్న ఆర్ఓ ప్లాంట్లు ( రివర్స్ ఆస్మాసిస్) గురించే సత్తుపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారి దృష్టికి ప్రభాతవార్త తీసుకెళ్లగా తాము లక్షల రూపాయలు పెట్టి ఏర్పాటు చేసి ప్రారంభించి గ్రామపంచాయతీలకి హ్యాండ్ వార్ చేశామని ఆరో ఓ ప్లాంట్లు మెయింటినెన్స్ పంచాయతీ లే చేసుకోవాలని మా సింగరేణి కి సంబంధం లేదని ఆయన తెలిపారు. బయట ప్రాంతాల్లో మినరల్ వాటర్ క్యాన్ పది నుంచి 20 రూపాయలకు కొనుగోలు చేసుకుంటున్నామని మన ఆర్వో ప్లాంట్ నుంచి స్వచ్ఛమైన శుద్ధి చేసిన నీటిని ఉచితంగా కాకుండా కనీసం క్యాన్ ఒక రూపాయ, లేదా రెండు రూపాయలకే అమ్మిన ఆ డబ్బులతో మెయింటెనెన్స్ చేసుకోవచ్చని అన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు బలోపేతం చేయాలి

**రూ.67.41 లక్షల విలువైన వైద్య పరికరాలు అందజేత**

**జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఈసీఐఎల్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో రూ.67.41 లక్షల విలువైన ఆధునిక వైద్య, పరిశుభ్రత పరికరాలను ఆసుపత్రికి అందజేసింది. ఐసీయూ, నేత్ర, ఆర్థోపెడిక్ విభాగాలకు అవసరమైన పరికరాలతో పాటు స్క్రబ్బింగ్ మెషిన్, స్వీపర్, హైప్రెజర్ వాషర్ తదితరాలను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... అందుబాటులోకి వచ్చిన పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. క్యాజువాలిటీని పరిశీలించిన ఆయన, ఓపీ సమయం ముగిసిన తర్వాత వచ్చిన రోగికి ఎలాంటి జాప్యం లేకుండా అత్యవసర వైద్యం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రి పరిశుభ్రతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఈసీఐఎల్ డైరెక్టర్ కన్నన్ వి.ఏ.ఎస్., సీఎంఓ డా. పి. వేణుబాబు, సునీల్ కుమార్ జె., అనిల్ కుమార్ ఏ., పూర్ణచందర్ పి., సాంబమూర్తి, ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. రాధామోహన్, సునీత, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోళ్లపాడు గ్రామంలో న్యాయ సేవలపై అవగాహన

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

న్యాయ సేవలను ప్రజల వద్దకు తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహిస్తున్న నాల్సా 60 డేస్ మెగా ఔట్రీచ్ డ్రైవ్ కాంపెయిన్ లో భాగంగా గురువారం టేకులపల్లి మండలం రోళ్లపాడు గ్రామంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ (సీనియర్ సివిల్ జడ్జి ) రోళ్లపాడు గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు న్యాయపరమైన సమస్యలు ఎదురైనప్పుడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా న్యాయ సహాయం పొందలేకపోతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని వివరించారు. ప్రజలు తమ సమస్యలను గ్రామంలోని విలేజ్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా కూడా తెలియజేసి అవసరమైన న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. అదేవిధంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు, పేదలు, అణగారిన వర్గాలు తమ హక్కులను తెలుసుకోవాలని, సమస్యలను న్యాయపరంగా పరిష్కరించుకోవడానికి అందుబాటులో ఉన్న న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు నాల్సా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న ఉచిత న్యాయ సేవలు, లోక్ అదాలత్, న్యాయ సహాయం, న్యాయ అవగాహన కార్యక్రమాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎస్.ఐ తిరుపతి, గ్రామ సర్పంచ్ కోడెం రాఘవమ్మ, గ్రామ కార్యదర్శి బెజ్జంకి రాజు, నాగరాజు, పారా లీగల్ వాలంటీర్లు కండెల్ వాల్, చరణ్ కుమార్, భారతి, రాజకుమారి, విద్యాసాగర్, జానకిరాం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిక్కుల్లో చింతల్ తండా..!!తాగునీరు కలుషితం.

**మురుగు నీటిలో మంచినీటిపైపులు చూసీ చూడనట్లే వదిలేస్తున్న సిబ్బంది**

**అనారోగ్యం పాలవుతున్న తండా వాసులు**

**.కూసుమంచి, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త)**



అసలే వ్యాధుల కాలం..ఇప్పటికే వైద్యారోగ్య శాఖ అధికారులు అన్నిగ్రామాల అధికారులకు, సిబ్బందికి పరిశుభ్రమైన వాతావరణంలో జీవనం సాగిస్తే వర్షాకాలంలో ప్రభలే అంటువ్యాధులైన డయేరియా లాంటి వ్యాధులు రాకుండా జాగ్రత్త పడొచ్చని సూచిస్తుంటే..గైగొళ్లపల్లి పంచాయతీ కార్యదర్శి గ్రామపరిధిలోని చింతల్ తండాలో తాగునీటికోసం ఏర్పాటు చేసిన బోరు మురికి నీటిలో మునిగి ఉన్నా, చుట్టూ మోకాటిలోతు మురుగునీరు చేరినా అదే నీరు తండాలోని ట్యాంకు ఎక్కించడం పట్ల గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కనీసం బోరుమోటార్ చుట్టూ మురుగు లేకుండా చేసే దిక్కులేకపాయే...నని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి కనీసం గ్రామంలో పారిశుధ్యం పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. అనారోగ్యం పాలవుతున్న తండావాసులు.. మురుగు నీరుకలిసిన నీరు ట్యాంకు ఎక్కించడంతో తండా వాసులు అదే నీరు వాడడంతో చర్మవ్యాధులు, వాంతులు, విరేచనాలు తదితర సమస్యలు వెంటాడుతున్నాయని గగ్గోలు పెడుతున్నారు. ఇదంతా కార్యదర్శి శివారు గ్రామాలపై శ్రద్ధ కనబరచకనే అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. .విధుల పట్ల, పంచాయతీలో పారిశుధ్యంపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శిపై జిల్లా అధికారులు చర్యలు తీసుకుని, తండా వాసుల ఆరోగ్యం కాపాడాలని, వెంటనే తాగునీరు సరఫరా చేసే బోరు వద్ద పారిశుధ్య పనులు చేపట్టి సురక్షితమైన మంచినీరు అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# మంత్రి చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**కూసుమంచి, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త)**





ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల కాలంలో పేద ప్రజల సంక్షేమమే ప్రధాన అజెండాగా పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం లబ్ధిదారులకు నివాస స్థలాల పట్టాలు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. 173 మంది లబ్ధిదారులకు రూ. 50.86 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మల్లేపల్లి గ్రామంలో 16 మంది లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్ళు, మునిగేపల్లి గ్రామంలో 12 మందికి ఇండ్ల స్థలాల పట్టాలు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదవాడి భద్రత, భరోసాయే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రతికూలంగా ఉన్నప్పటికీ, ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా ఇప్పటివరకు సుమారు రూ. 3,250 కోట్ల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర వ్యాప్తంగా పేదల వైద్య సహాయం కోసం అందించామని మంత్రి అన్నారు. వైద్యాన్నే కాకుండా పేద పిల్లలకు ప్రైవేట్ రంగానికి దీటుగా ప్రభుత్వ రంగంలో మెరుగైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో మొదటి విడత కింద 4.5 లక్షలు, రెండో విడతలో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, పాలేరు నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో సగం నిర్మించి వదిలేసిన ఇళ్లను పూర్తి చేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం రూ. 1,100 కోట్లు వెచ్చించిందని, ప్రజాధనం వృథా కాకుండా పేదలకు ఇళ్లను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ హయాంలో పేదల కోసం సేకరించి, ఆ తర్వాత ఆక్రమణలకు గురైన నివాస స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చామని మంత్రి తెలిపారు. ఆక్రమణల నుంచి విడిపించిన స్థలాలను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దక్కేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. పేద నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడంలో ఈ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు చేరేలా నిరంతరం శ్రమిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు.

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో శ్రీ భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మంతోజు పవన్ కుమార్ చార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ బ్రాహ్మణులు మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు ప్రపంచపు తొలి వాస్తుశిల్పి, సృష్టికర్తగా ప్రసిద్ధి చెందారని, కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ ఆయన ఆదర్శమని పేర్కొన్నారు. విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. జయంతి వేడుకలకు భక్తులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దీంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణులు తౌడోజు బిక్షమయ్య, ధర్మపురి శ్రీనివాసచారి, చంద్రగిరి రాధాకృష్ణ, కట్టుకోజ్వల సురేష్, వజ్జాల పరిపూర్ణ చారి, చిలకమర్రి రామకృష్ణ, భౌరోజు బిక్షమయ్య, బొడ్డుపల్లి బ్రహ్మాచారి, వజ్జాల బ్రహ్మయ్య, నోముల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాసభలనువిజయవంతం చేయండి



**టేకులపల్లి ప్రభాతవార్త:**

అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం బద్దుతండ గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు .మహాసభల పోస్టర్స్ ను ఆవిష్కరించిన సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్యా హర్జ భూక్య నర్సింగ్ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభలో చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తారని అన్నారు. 28వ తారీకు జరుగు బహిరంగ సభలో వివిధ రాష్ట్రాల నాయకులు పాల్గొని రైతు సమస్యలపై వాటి పరిష్కారం పై ప్రసంగిస్తారని అన్నారు కావున 28వ తారీకు జరుగు బహిరంగ సభను 29. 30 తేదీల్లో జరుగు మహాసభలను అధిక సంఖ్యలో రైతులు కూలీలు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల నాయకులు అనంతోజు చంద్ర చారి, లింబ, జంబు , లాల్యా,లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నూరు శాతం ఫలితాలను సాధించాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నూరు శాతం ఫలితాలను సాధించాలని రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు వెల్లడించారు. గురువారం రాయగూడెం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులకు ఏకరూప దుస్తులు, షూస్ ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బోయిన వేణు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రైవేట్ కు దీటుగా ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మాజీ ఎంపీపీ కొర్లకుంట్ల నాగేశ్వరరావు. రాయగూడెం గ్రామ ఉపసర్పంచ్ సూరేపల్లి ప్రేమకుమార్, గ్రామస్తులు ఇరగదిండ్ల నాగరాజు, కాళంగి వీరబాబు, మేకల మాధవి, తీగ హనుమంతరావు, లింగన్న, బోయిన కొండలు, దేగల వేణు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం..

**కూసుమంచి, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త) :**



తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకుని గురువారం కూసుమంచి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో తాటిపాముల జశ్వంత్ కుమార్ జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని అర్హులకు అందించడమే పరమావధిగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మండలప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**గ్రామాల్లో వెల్లివిరుస్తున్న భక్తి సందడి.. మండపాల్లో ప్రత్యేక పూజలు.విద్యుత్ దీపాల అలంకరణ..సాంస్కృతిక కార్యక్రమాలతో పండుగ వాతావరణం.**

ఏన్కూరు, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త



:వినాయక చవితి వచ్చిందంటే పట్టణాల కంటే గ్రామాల్లోనే పండుగ సందడి మరింత ప్రత్యేకంగా కనిపిస్తుంది.ఊరం తా ఒక్కటై భక్తిశ్రద్ధలతో గణనాథుడిని కొలుస్తూ పండుగను సంబరంగా జరుపుకోవడం పల్లెల్లో ఆనవాయితీగా కొన సాగుతోంది.ఈ క్రమంలో ఏన్కూరు మండల వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల్లో శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి విగ్రహా లను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.దీంతో గ్రామాలన్నీ గణనాథుడి నామస్మరణతో మా రుమోగుతున్నాయి.ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మండపాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అందం గా అలంకరించారు.భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు :ప్రతిరోజూ ఉదయం..రాత్రి వేళల్లో దంపతులు పీటలపై కూర్చొని వేద పండితుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు.గ్రామ పెద్దలు..మహిళలు.. చిన్నారులు కొత్త దుస్తులు ధరించి మండపాల వద్దకు చేరుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.పూజారులు వినాయక వ్రత కథను చదివి వినిపిస్తుండగా భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలకిస్తున్నారు.ప్రతిరోజూ ఉదయం..సాయంత్రం స్వామివారికి హారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు.పూజా కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతుండటంతో మండపాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటోంది.భక్తి పాటలు..డప్పుల మోతతో సందడి :పండుగ మొదటి రోజు నుంచే గ్రామాల్లో భక్తి పాటలు..డప్పుల మోత..మైక్ సెట్ల శబ్దాలతో సందడి నెలకొంది.ఉద యం నుంచే వినిపించే భక్తి గీతాలు..గణనాథుడి నామస్మరణతో గ్రామాల్లో పండుగ వాతావరణం మరింత ఉత్సా హభరితంగా మారింది.చిన్నారులు.. యువత మండపాల వద్ద ఉత్సవాల్లో ఉత్సా హంగా పాల్గొంటున్నారు.సాంస్కృతిక కార్యక్రమాలతో అలరింపు :రాత్రి వేళల్లో ఆయా గణేష్ మండపాల వద్ద ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.చిన్నారులు..యువత ప్రదర్శించే నృత్యాలు..పాటలు..ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆ కట్టుకుంటున్నాయి .ప్రతిభ కనబరిచిన చిన్నారులు..యువతకు ఉత్సవ కమిటీ సభ్యులు బహుమతులు అందజే స్తున్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లోని కుటుంబాలు..యువత..మహిళలు పెద్ద సంఖ్యలో మండపాల వద్దకు చేరుకోవడంతో పల్లెల్లో సందడి నెలకొంది.నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా..భక్తిశ్రద్ధలతో కొనసా గుతున్నాయి.

# పోషణ మాసం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు

కారేపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



కారేపల్లి మైనారిటీ గురుకుల రెసిడెన్షియల్ కళాశాలలో విద్యార్థులకు పోషణ మాసం సందర్భంగా గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కామేపల్లి సీడీపీఓ ఉమ పాల్గొని విద్యార్థులకు పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, బాల్యవివాహాల నివారణ, బాలల రక్షణ, చైల్డ్ హెల్ప్‌లైన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీడీపీఓ ఉమ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ పోషకవిలువలు కలిగిన ఆహారం తీసుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను వివరించి, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు.అలాగే బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, బాలల హక్కులు, బాలల రక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. పిల్లలకు ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని, అవసరమైనప్పుడు చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, మంచి కమ్యూనికేషన్, సానుకూల ఆలోచనా విధానం, క్రమశిక్షణ వంటి లక్షణాలను పెంపొందించుకోవడం ద్వారా పర్సనాలిటీ డెవలప్‌మెంట్ సాధించవచ్చని సీడీపీఓ ఉమ గారు వివరించారు.ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్, సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, వరలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫాం,షూస్ పంపిణీ.

.ఏన్కూరు,సెప్టెంబర్ 17, ప్రభాత వార్త :

ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని బురద రాఘవాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో గురువారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు సాగి సుజాత జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు ప్రజాపాలన దినోత్సవ ప్రాధాన్యతను వివరించా రు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సాగి సుజాత మాట్లాడుతూ..1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సం స్థానం నిజాం పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రాత్మక సందర్భాన్ని పురస్క రించుకుని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.నాటి స్వాతంత్ర్య సమరయోధు లు..ఉద్యమకారుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె అన్నారు.తెలంగాణ చరి త్ర..స్వేచ్ఛ.. ప్రజాస్వామ్య విలువల గురించి విద్యార్థులు తెలుసుకోవాలని ఆమె సూచించారు.దేశ సమైక్యత..సమ గ్రత..జాతీయ భావనలను పెంపొందించుకోవడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థుల కు ఆమె సూచించారు.విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆ మె ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో యూనిఫామ్ లు..షూస్ అంద జేశారు.విద్యార్థుల అభివృద్ధితో పాటు వారి అవసరాలను గుర్తించి అవసరమైన సహకారం అందించడం అభినంద నీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం దేశభక్తి..సామాజిక బాధ్యతలపై విద్యార్థులలో అవగాహన కలి గించేలా కొనసాగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాగబోయిన రాణి,ఉప సర్పంచ్ బరపటి వెంకటనారాయణ,అ మ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ హేమలత,పాఠశాల సిబ్బంది పొట్ట రామారావు ,శ్రీనివాసరావు,పుల్లయ్య,నాగేశ్వరరా వు, కృష్ణ,బావ్‌సింగ్,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచిన కేసీఆర్

ఏన్కూరు, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త

:గిరిజనుల దశాబ్దాల ఆకాంక్షలను గుర్తించి తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడంతో పాటు గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని వైరా నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు డాక్టర్ బానోతు చంద్రావతి



అన్నారు.మండల పరిధిలోని హిమాంనగర్ గ్రామంలో గిరిజన నాయకులు యువత..మహిళల ఆహ్వానం మేరకు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ బానోతు చంద్రావతి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.గిరిజన నాయకు లు..గ్రామస్తులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బానోతు చంద్రావతి మాట్లాడుతూ..గిరిజ నుల సమస్యలను కేవలం ఎన్నికల సమయంలో గుర్తు చేసుకోవడం కాకుండా..వారి అభివృద్ధి..హక్కులు..భవిష్య త్తు.. కోసం శాశ్వతమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని ఆమె అన్నారు.గిరిజనుల దశాబ్దాల కళ అయి న తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడం ద్వారా..వారికి స్థానిక పాలనలో భాగస్వామ్యం కల్పించారని ఆ మె తెలిపారు.తండాలు గ్రామపంచాయతీలుగా ఏర్పడడంతో గిరిజన గ్రామాలకు ప్రత్యేక గుర్తింపు రావడంతో పా టు గ్రామస్థాయిలోనే అభివృద్ధి పనులను నిర్ణయించుకునే అవకాశం ఏర్పడిందని ఆమె అన్నారు.సర్పంచులు..వా ర్డు సభ్యులుగా గిరిజనులకు రాజకీయ ప్రాతినిధ్యం పెరిగి తమ ప్రాంత సమస్యలను వారే పరిష్కరించుకునే పరి స్థితి ఏర్పడిందని ఆమె పేర్కొన్నారు. యువత భవిష్యత్తుకు రిజర్వేషన్ కీలకం :గిరిజనుల రిజర్వేషన్‌ను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ అప్పటి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయ ము గిరిజన యువత భవిష్యత్తుకు ఎంతో కీలకమైందని ఆమె అన్నారు.విద్య..ఉద్యోగ రంగాలలో గిరిజన యువ తకు మరిన్ని అవకాశాలు అందించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు.గిరిజన విద్యార్థు లు ఉన్నత విద్యను అభ్యసించి పోటీ పరీక్షల్లో విజయం సాధించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని..యువత అం దుబాటులో ఉన్న విద్యా..ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.తండాలను గ్రా మ పంచాయతీలుగా మార్చడం ద్వారా గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు స్థానికంగా స్వ యం పాలన..రాజకీయ ప్రాతినిధ్యానికి అవకాశం ఏర్పడిందని తెలిపారు.గిరిజన మహిళల పాత్ర కీలకం :గిరిజన మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు సామాజిక అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె అ న్నారు.మహిళలకు విద్య..ఉపాధి..స్వయం ఉపాధి అవకాశాలు మరింత పెరగాలని ఆమె ఆకాంక్షించారు.గిరిజన మహిళల ఆర్థిక స్వాలంబన కోసం ప్రభుత్వాలు ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని ఆమె కోరారు. గిరిజనుల అభివృద్ధికి అనేక చర్యలు :కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గిరిజన విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం..గురుకులాల విస్తరణ..తండాలు..గిరిజన గ్రా మాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగిందని చంద్రావతి గుర్తుచేశారు.గిరిజన సమాజానికి సంబంధించిన హక్కులు..రిజర్వేషన్లు..అభివృద్ధి అంశాలపై నిరంతరం అవగాహన కల్పించాల్సి న అవసరం ఉంద న్నారు.గిరిజన యువతకు విద్య..ఉద్యోగ అవకాశాలు అందేలా రిజర్వేషన్ ప్రయోజనాలను సమర్థవంతంగా అమ లు చేయడంతో పాటు పోడు భూముల సమస్యకు పరిష్కారం చూపాలని ఆమె కోరారు.తండాల అభివృద్ధి..గిరిజ న సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని ఆమెడిమాండ్ చేశారు.హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం:చంద్రావతి.ఎన్నికల సమయంలో గిరిజనులకు ఇచ్చిన హామీల అమలులో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని డాక్టర్ బానోతు చంద్రావతి విమర్శించారు.గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు..విద్యలో రిజర్వేషన్ ప్రయోజనాల అ మలు..పోడు భూముల సమస్య పరిష్కారం..తండాల అభివృద్ధి.. సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం దృష్టి సా రించాలన్నారు.ఇప్పటికే సాధించిన గిరిజన హక్కులను కాపాడటంతో పాటు..ఇంకా పరిష్కారం కావాల్సి న సమ స్యలపై బీఆర్ఎస్ గిరిజన నాయకత్వం నిరంతరం పోరాటం చేస్తుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మాలో తు నాగేశ్వరరావు,బోడా శివాజీ,భూక్యా సోమ,గుగులోతు బీమ్లా,నునావత్ నరసింహ,బానోత్ వంశీ,వాంకడోతు వి నోద్,బానోతు బాలాజీ (మాజీ సర్పంచ్),బానోతు రాంజా,బానోతు చీనా,బానోతు బాల్యా,నునావత్ బాల్యా,బానో తు మత్రు,బానోత్ నరసింహ,భూక్యా వీరన్న,ఆంగోతు శ్రీను,లకావత్ నవీన్,కలోత్ బాలాజీ,బానోతు చంటి,బానో తు రాంబాబు,బానోతు మంగు,ఆంగోత్ రాము,ఆంగోత్ నరేష్,బానోత్ రాములు తదితర గిరిజన పెద్దలు,యువకు లు,మహిళలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం సమృద్ధిని సాధించి ఆదర్శంగా నిలవాలి

కామేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

కామేపల్లి లో అజంతా మండల మహిళా సమాఖ్య 20వ, వార్షికోత్సవ సభను మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కన్నమాల ఉషశ్రీ అధ్యక్షతన విజయ వంతంగా నిర్వహించారు. ఘనంగా నిర్వహించిన వార్షికోత్సవ మహాసభలో ఎంపీడీవో ధరావత్ సోలాల్, ఐసిడిఎస్ సిడిపివో ఉమ, ఏపిఎం ఎం. వెంకట రామారావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.మహిళల అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను,పథకాలను వివరించారు.మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ సమాఖ్యల సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ సమాఖ్య లీడర్లు,సంబంధిత అధికారులు సమావేశంలో గత సంవత్సర కాలంలో మహిళా సమాఖ్య ద్వారా చేపట్టిన కార్యక్రమాలను, సాధించిన ప్రగతి, మహిళా సంఘాల పనితీరు, పొదుపు,రుణాల నిర్వహణ, ఆర్థిక కార్యకలాపాలు, మహిళల జీవనోపాధి అభివృద్ధి తదితర అంశాలపై సమీక్షించారు.మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, బ్యాంకు,లింకేజీ,సిఐఎఫ్, పీఎం ఎఫ్ఎంఈ,రూరల్ అవుట్లెట్లు,అదే విధంగా బ్యాంకుల ద్వారా వ్యాపారాలకు వ్యక్తిగత రుణాలు మంజూరు,చిన్న తరహా వ్యాపారాలను ప్రోత్స హించడం,మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయడం, కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం వంటి అంశాలపై సభ్యులకు అవగాహన కల్పించారు. మహిళా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధిస్తూ, కుటుంబంతో పాటు గ్రామ అభివృద్ధిలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని సమావేశంలో పేర్కొన్నారు. రానున్న కాలంలో మహిళా సంఘాల కార్యకలాపాలను మరింత విస్తరించి, ప్రతి మహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని నిర్ణయించారు.20వ,వార్షిక మహాసభ సందర్భంగా గత సంవత్సరపు ఆదాయవ్యయాలు, సంఘం కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక తదితర అంశాలను సర్వసభ్య సమావేశం ముందు ఉంచి సభ్యుల ఆమోదం పొందారు.మహిళా సమాఖ్య భవిష్యత్ కార్యక్రమాలపై సభ్యుల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించి, వాటి ఆధారంగా రాబోయే సంవత్సరానికి తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యక్రమ కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వం అందిస్తున్న అన్ని కార్యక్రమాలను గ్రూపులకు అనుసంధానం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు ఐక్యతతో పనిచేస్తూ, మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ సభలో సెర్ప్ సీసీలు పుష్ప,సరోజినీ,నాగమణి, సుభద్ర,ఉపేంద్ర,శోభ, ఆపరేటర్ వంశీ, అకౌంటెంట్ కౌసల్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వల్లనే తెలంగాణకు విమోచన

కామేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :

ఆనాడు నిజాం నిరంకుశ పాలన నుండి 1948 సెప్టెంబర్ 17న ఆంధ్ర పాలకుల నుండి 2014 జూన్ 2న తెలంగాణకు విముక్తి కలిగించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని,ఈ విషయం ఎవరూ కాదనలేని నగ్నసత్యమని డిసిసిబి డైరెక్టర్,మాజీ జడ్పీటిసి మేకల మల్లిబాబు యాదవ్, కొండాయిగూడెం పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు అన్నారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామం లో కొండాయిగూడెం ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆవరణంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు ఆధ్వర్యంలో గురువారం జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ నిజాం సంస్థానం మాత్రం నిరంకుశంతో భారత ప్రభుత్వంలో కలవకుండా, నిరంకుశత్వంతో తన రౌడీ మూక రజాకారులతో తెలంగాణ ప్రజలపై అనేక హింసలకు పాల్పడటం జరిగిందని, ఎదురు తిరిగినందుకు నిర్దాక్షిణ్యంగా బైరాన్ పల్లి లో 1000 మందిని ఒకేసారి ఉరి తీయడం జరిగిందని, మహిళలను నగ్నంగా గ్రామాల్లో పరిగెత్తించారని, చెట్లకు వేలాడదీసి కింద మంటలు పెట్టి వారిని, వెట్టి చాకిరి ద్వారా పన్నులు వసూలు చేసి నిజాం నవాబు భోగభాగ్యాలు అనుభవించే వారని, ఇలాంటి కృత్యాలను చూసి సాయుధ తెలంగాణ కమ్యూనిజం, ఆర్య సమాజ్ లాంటి సంస్థలు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేయడం జరిగిందని, ఆ పోరాటంలో భాగంగా దొడ్డి కొమరయ్య,చాకలి ఐలమ్మ, షేక్ బందగి, కవులు కళాకారులు ను కాల్చి వేయడం జరిగిందని తెలిపారు.ఇంతటి అకృత్యాలు చూసి నాటి నెహ్రూ ప్రభుత్వంలోని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య చేపట్టి నిజాం కోరలను ఊడదీసి భారత ప్రభుత్వంలో తెలంగాణను విలీనం జరిగిందని, అదేవిధంగా ప్రత్యేక తెలంగాణ కోసం ఎంతోమంది విద్యార్థులు నేలకొరిగారని, కాంగ్రెస్ పార్టీకి ఆంధ్రాలో రాజకీయమనుగడ ఉండదని తెలిసికూడా, తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ చేసిన త్యాగంతో,ఆంధ్ర పాలకుల నుండి తెలంగాణకు స్వేచ్ఛా వాయువులు లభించాయని,ఈ విషయాన్ని ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డ ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ కార్యదర్శి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్లు, కొమ్మినేని శ్రీనివాసరావు, ఐతనబోయిన విఠల్ రావు, ఉప్పుగండ్ల వీరభద్రరావు, శీలం పుల్లయ్య, అయితన బోయిన నాగేశ్వరరావు, అంబడిపూడి వెంకటయ్య, దండగల దేవేంద్ర, సిబ్బంది షేక్ సలీం, బోడ రమేష్, ధనియాకుల రామారావు ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

కామేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో గురువారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని తహశీల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ కేవీ శ్రీనివాసరావు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ధరావత్ సోలాల్, రైతువేదిక వద్ద ఏవో బి.తారాదేవి, స్త్రీశక్తి భవనంలో అజంతా మండల సమాఖ్య అధ్యక్షురాలు కన్నమాల ఉష, ఎం ఆర్ సి లో ఎంఈవో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.వేడుకల విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వివిఎస్



శాస్త్రి,మండల ప్రజా పరిషత్ సూపరింటెంట్ తన్నీరు నరేందర్,సీనియర్ అసిస్టెంట్ పాపారావు, డిప్యూటీ తాసిల్దార్ రఫీ, ఏపీఎం వెంకట రామారావు, ఏపీవో అద్దంకి శ్రీ రాణి, ఈసీ ధామాల వెంకటేశ్వర్లు, జిపిఓలు అనిల్, శ్రీ వాణి, హౌసింగ్ ఏఈ అక్రమ్, పి ఆర్ ఏ ఈ వేములపల్లి కేశవరావు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.అదే విధంగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, స్వామి వివేకానంద సెంటర్ వద్ద బిజెపి మండల అధ్యక్షులు జరపల రామా రావు, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, పంచాయతీ కార్యాలయం లో ఉపసర్పంచ్ అజ్మీర నాగమణి, ఆర్యే పురం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అజ్మీర ద్వాలి, జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మేడేపల్లి అమరుల త్యాగాలను స్మరించుకుందాం

### తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి.-

ఏన్కూరు,సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

:తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన మేడేపల్లి గ్రామానికి చెందిన అమరుల త్యాగాలను స్మరించుకోవాలని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు.గురువారం మండల పరిధిలోని మే డేపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట అమరుల స్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.దొంత బోయిన నా గేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బండ్ల చిన్నయ్య సీపీఎం జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ..మేడేపల్లి ప్రాంతానికి చెందిన తాటి సత్యం..తాటి సుబ్బమ్మ..బండ్ల పెద్ద జోగయ్య తదితరులు నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు కోల్పోయారని



ఆయన తెలిపారు.తెలంగా ణ రైతాంగ సాయుధ పోరాటం భూమి..భుక్తి..విముక్తి కోసం సాగిన వీరోచిత పోరాటమని ఆయన పేర్కొన్నారు.కు లమతాలకు అతీతంగా ప్రజలంతా సమానమేనని భావనతో ఈ పోరాటం సాగిందని ఆయన అన్నారు.దొడ్డి కొమ రయ్య వీరమరణంతో కమ్యూనిస్టుల నాయకత్వంలో 1946 నుంచి 1951 వరకు తెలంగాణ సాయుధ పోరాటం కొ నసాగిందని ఆయన తెలిపారు.నైజాం పాలనలో బ. ౕ నా ని ా య వ ు ల దోపిడీ..వెట్టి చాకిరీ..నిర్బంధానికి వ్యతిరేకంగా ప్రజ లు పెద్ద ఎత్తున ఉద్యమించారని ఆయన వివరించారు.తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే ప్రయ త్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.ఈ పోరాటంలో హిందువులతో పాటు ముస్లింలు కూడా పాల్గొని త్యాగాలు చేశారని తెలిపారు. మతాల మధ్య పోరాటంగా చిత్రీకరించడం సరికాదన్నారు.భూమి..భుక్తి..విముక్తి ప్ర ధాన లక్ష్యాలుగా సాగిన పోరాటం వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండ్ల చిన్న జోగయ్య,సీపీఎం మండల కమిటీ సభ్యులు ఇటకాల లెనిన్,ఏర్పుల రాములు,వి.నాగార్జున,వాగబోయిన పిచ్చయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి

కామేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

మహిళలు అన్ని రంగాల్లో రాణించి ముందుకు సాగాలని కామేపల్లి ఐసిడిఎస్ సిడిపిఓ ఉమ పిలుపునిచ్చారు.పోషణ మాసం సందర్భంగా గురువారం కామేపల్లి లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. మహిళలు సమాజంలో ఒక అడుగు ముందుకు వేసి మహిళా సాధికారతకు ప్రతీకగా నిలుస్తూ ఆడవారు దేనికీ వెనకడుగు వేయరని నిరూపిస్తున్నారని తెలిపా రు.స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా,సామాజికంగా ఎదుగుతూ కుటుంబ అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అదే విధంగా మహిళలు తమ కుటుంబం గురించి



ఆలోచించడంతో పాటు తమ ఆరోగ్యం గురించి కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని తమ కోసం కేటాయించుకుని, మంచి పోషకాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని అవగాహన కల్పించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యకరమైన కుటుంబాన్ని,తద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలరని తెలిపారు. పిల్లలు, గర్భిణీలు, బాలింత లకు సమతుల్యమైన పోషకాహారం ఎంతో అవసరమని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకవిలువలు కలిగిన ఆహారం, బాలామృతం వంటి పౌష్టికాహార పదార్థాల ప్రాధాన్యత, వాటి ప్రయోజనాలపై సభ్యులకు అవగాహన కల్పించారు. పిల్లల ఎదుగుదల, శారీరక మానసిక వికాసానికి అవసరమైన పోషకాహారాన్ని అందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు విజయలక్ష్మి, వరలక్ష్మి, ఏపీఎం ఎం. వెంకటరామారావు,స్వయం సహాయక సంఘాల సభ్యులు,అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఏన్కూరు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

.ఏన్కూరు, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త

:ఏన్కూరు ప్రెస్ క్లబ్కు 2026..27 సంవత్సరానికి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది.ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ నెం బర్ 225/2025కు సంబంధించి గురువారం నిర్వహించిన ఎన్నికల కార్యక్రమంలో సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా ఇస్లావత్ నరసింహా..ప్రధాన కార్యదర్శిగా బానోతు రమేష్..కోశాధికారిగా ఎమ్మెస్ గోపాలరావు ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షుడిగా ఎలుగోటి అశోక్రెడ్డి..గౌరవ అధ్యక్షుడిగా భానోతు గోపికృష్ణ ఎ న్నికయ్యారు.ప్రచార కార్యదర్శులుగా వినోద్కుమార్..ధరావతు రాము..కార్యవర్గ కార్యదర్శులుగా సాయి లక్ష్మణ్.. గుగులోతు మజీలాల్,గౌరవ సలహాదారుగా బాలబత్తుల శివకుమార్,జాయింట్ సెక్రటరీగా కాటేపల్లి చంద్రశేఖర్ ఏ కగ్రీవంగా ఎన్నికయ్యారు.ఐక్యతతో.. హక్కుల పరిరక్షణకు :ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ..ప్రెస్ క్లబ్ ఐక్యతను కాపాడుతూ జర్నలిస్టుల సంక్షేమం హక్కుల పరిరక్షణ కోసం సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు.ఏన్కూరు మండలంలోని ప్రజా సమస్యలను అధికా రుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.ప్రజలకు..ప్రభుత్వ యంత్రాం గానికి మధ్య వారధిగా మీడియా పాత్రను మరింత బాధ్యతాయుతంగా నిర్వహిస్తామని తెలిపారు.ప్రెస్ క్లబ్ అభి వృద్ధికి సభ్యులందరి సహకారంతో ముందుకు సాగుతామని..జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పని చేస్తామని నూతన కార్యవర్గం పేర్కొంది.అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను బావ్ సింగ్,ఠాగూర్,గోపి తదితర ప్రెస్ క్లబ్ సభ్యులు అభినందించారు.

# అరెస్ట్ చేసి చేతులు దులుపుకోవడం కాదు

**ఉపా చట్టం నమోదు చేయాలి : జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



చుంచుపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

హమారా ప్రసాద్ ను తూతూ మంత్రంగా అరెస్ట్ చేసి చేతులు దులుపుకోవడం కాదని, అతనిపై ఊపా చట్టం కింద కేసు నమోదు చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ఫంక్షన్ హాల్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అంబేద్కర్ ని ప్రపంచమంతా మేధావిగా గుర్తించి ఆయన జయంతిని వరల్డ్ నాలెడ్జి డే గా ప్రకటిస్తే అటువంటి మహనీయుడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, అంబేద్కర్ పై కల్పిత నాయకుడు పుస్తకాన్ని 18వ తేదీన ఆవిష్కరణ చేస్తానని ప్రకటించిన హమారా ప్రసాద పై గత కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో అంబేద్కర్ వాదులు రాజకీయ పార్టీల నాయకులు పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసినా ప్రభుత్వం ముందే అరెస్టు చేయకపోవడం వల్ల సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కల్పిత నాయకుడు పుస్తక ఆవిష్కరణకు పూనుకున్నాడని, ప్రభుత్వ అండదండలు లేకుండానే ఇంత సాహసానికి పూనుకున్నాడా అని ప్రశ్నించారు ఇన్ని రోజులు అరెస్ట్ చేయకుండా ఇప్పుడు ప్రభుత్వం అరెస్ట్ చేయడం కాదని అతనిపై ఊపా చట్టం కింద కేసు నమోదు చేసి బెయిల్ రాకుండా చేయాలని అంబేద్కర్ పై హమారా ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మోనంగా ఉంటుందని ప్రశ్నించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మాదులు హమారా ప్రసాద్ తో అంబేద్కర్కు వ్యతిరేకంగా మాట్లాడిస్తుంది వాస్తవం కదా అని నిలదీశారు. నిజంగా బీజేపీ వారికి సంబంధం లేకపోతే హమారా ప్రసాద్ అంశంపై మోనంగా ఎందుకు ఉంటున్నారు. బహుజన సమాజానికి సమాధానం చెప్పాలన్నారు. అంబేద్కర్ జీవించి ఉంటే గాడ్సే గాంధీని కాల్చిన విధంగా తాను అంబేద్కర్ ను చంపేవాడిని అని వ్యాఖ్యలు చేసినా ప్రభుత్వం ఎందుకు ఊపా చట్టం కింద కేసు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. జైభీమ్ రావ్ భారత్ పార్టీ ప్రజా సంఘాల నుండి వస్తున్న వ్యతిరేకతతో ప్రభుత్వం అరెస్ట్ చేసినట్టు సమాచారం ఉందని అరెస్ట్ చేసిన హమారా ప్రసాద్ కు బెయిల్ రాకుండా కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, కిరణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి విముక్తి

కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ జరిగిన సీ.సీ.నం.429/2017 చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి అనుకూలంగా తీర్పు వెలువడింది. ఫిర్యాదుదారు సమర్పించిన చెక్కు 'ఫండ్స్ ఇన్సుఫిసిఎంట్' కారణంగా డిషానర్ కావడంతో నెగిటియాల్ ఇన్స్రుమెంట్స్ యాక్ట్ సెక్షన్ 138, 142 కింద కేసు నమోదైంది. విచారణ సందర్భంగా ఫిర్యాదుదారు సాక్ష్యాలు సమర్పించగా, నిందితుడి తరఫున సీనియర్ న్యాయవాది పాల రాజశేఖర్ వాదనలు వినిపించారు. ఆరోపణలను సందేహాతీతంగా నిరూపించడంలో ఫిర్యాదుదారు విఫలమయ్యారని న్యాయవాది వాదించారు. వాదనలు, సాక్ష్యాలు, రికార్డులను పరిశీలించిన కోర్టు 17092026న నిందితుడిని నిర్దోషిగా ప్రకటిస్తూ తీర్పు ఇచ్చింది. జూనియర్ న్యాయవాది పి.ఇందిరా ప్రియదర్శిని న్యాయ సహకారం అందించారు.

## లక్ష్మీదేవిపల్లి గురుకులంలో ఘనంగా "స్వచ్ఛతా హీ సేవ" కార్యక్రమం

పాల్వంచ, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త:



పాల్వంచ మండలం లక్ష్మీదేవిపల్లిఎస్ గ్రామపంచాయతీ పరిధిలోని గురుకుల పాఠశాలలో "స్వచ్ఛతా హీ సేవ-2026" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడంతో పాటు విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2026 గురించి వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించడం ప్రతి పౌరుడి బాధ్యత అని సూచించారు. స్వచ్ఛత అలవాట్లను ప్రతి విద్యార్థి తమ కుటుంబ సభ్యులకు, గ్రామ ప్రజలకు తెలియజేసి పరిశుభ్రమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని డీపీవో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో షేక్ షాబ్నా, గురుకులం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

## జామ్లా తండాలో టీబీ, హెచ్ఐవీ స్క్రీనింగ్

**టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా ఎక్స్‌రే పరీక్షలు**

సుజాతనగర్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చేతనగర్ మండలం జామ్లా తండా గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా ఎక్స్ రే స్క్రీనింగ్, హెచ్ఐవీ పరీక్షల కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో, సర్పంచ్ శారద, పంచాయతీ కార్యదర్శి జమున అధ్యక్షతన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన టీబీ అలర్ట్ ఇండియా సంస్థ స్టేట్ ప్రోగ్రామ్ స్పెషలిస్ట్ డాక్టర్ కె. వెంకటరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలోని ఆరోగ్య సమస్యలు, ముఖ్యంగా ఊపిరితిత్తులకు సంబంధించిన ఇబ్బందులు ఉన్నవారిని గుర్తించేందుకు ఎక్స్ రే పరీక్షలు నిర్వహించారు. టీబీ అలర్ట్ ఇండియా ఎక్స్ రే నిపుణుడు సాయి, కోఆర్డినేటర్ తదితరులు ఎక్స్ రే స్క్రీనింగ్ నిర్వహించారు. సంపూర్ణ సురక్ష సంస్థకు చెందిన ప్రియాంక బృందం, ఐసీటీసీ విభాగం సిబ్బంది సంయుక్తంగా రక్త నమూనాలు సేకరించి హెచ్ఐవీ స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆదిలక్ష్మి, సునీత, టీబీ సూపర్‌వైజర్ రాఫాయేలు, ఆశా కార్యకర్తలు శారద, సువ్వాలి తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేత ఊటుకూరి లక్ష్మణ్‌కు ఘన నివాళి

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దివంగత ఊటుకూరి లక్ష్మణ్ దశదిన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతానికి లక్ష్మణ్ చేసిన సేవలు మరువలేనివని కోనేరు పూర్ణ, ఆళ్ల మురళి, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు కొనియాడారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, అభిమానులు పాల్గొన్నారు.



## శ్రీ ఈశ్వర్ గణేష్ మహల్‌లో నాలుగో రోజు వేడుకలు ఘనం

**10,116 కుడుముల నైవేద్యం, మహిళలకు లక్కీడ్రా**

పాల్వంచ, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త:



పాల్వంచలో 60 సంవత్సరాల చరిత్ర కలిగిన వర్తక సంఘం ఆధ్వర్యంలో శ్రీ ఈశ్వర్ గణేష్ మహల్‌లో నిర్వహిస్తున్న శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామివారి వినాయక నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మహోత్సవాల్లో భాగంగా గురువారం నాలుగో రోజు సంపత్ గణపతి కళ్యాణ గానామృతంతో పాటు 10,116 కుడుముల ప్రసాద నైవేద్య కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు నాని శర్మ ఆధ్వర్యంలో, మహిళా సేవాదళ్ అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి సమన్వయంతో మహిళా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి భక్తిశ్రద్ధలతో సేవలు సమర్పించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎనుముల రాకేష్ రెడ్డి, జిల్లా యువజన నాయకులు జూపల్లి దుర్గాప్రసాద్, టౌన్ అధ్యక్షులు రాజ్ గౌడ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మహిళా భక్తుల కోసం నిర్వహించిన లక్కీ డ్రాలో మూడు చీరలను బహుమతులుగా అందజేశారు. స్వర్ణ లక్ష్మి జువెలరీ, విశ్వ సాయి ఆటోమొబైల్స్, సిటీ స్టైల్ క్లాత్ షోరూం (లక్ష్మీనగరం), ఉత్సవ కమిటీ సంయుక్తంగా ఈ బహుమతులను స్పాన్సర్ చేశారు. లక్కీ డ్రాలో నాదెండ్ల రూప, సులోచన, కొత్తగుండ్ల తేజు విజేతలుగా నిలిచారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గూడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ, వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి మహోత్సవాలను ప్రతిరోజూ నియమనిష్టలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందుతున్నారని పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భరతనాట్యం, నృత్య, గాన కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు అవార్డులు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చలవాది రాజ్యలక్ష్మి, చవ్వ సంతోష్, తాటికొండ సురేష్, తాటిపల్లి దీప్తి, మోనిక, పూర్ణిమ, మంజుల, బిందు, కళ్యాణి, వంకధార ఇందిరా, తాటికొండ స్వప్న, రేపాక పద్మజ, రాయపూడి అశ్విని, మహిపతి పార్వతి తదితరులు, పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు, వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో భగవాన్ విశ్వకర్మ జయంతి

జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 17:

విశ్వబ్రాహ్మణుల మండల కమిటీ ఆధ్వర్యంలో భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలను మండల కేంద్రాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ సమాజ సభ్యులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భగవాన్ విశ్వకర్మకు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సంఘం మండల అధ్యక్షులు పూసాల శ్రీనివాసచారి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు సృష్టి, నిర్మాణ నైపుణ్యాలకు ప్రతీకగా భావించబడుతున్నారని తెలిపారు. వృత్తి నైపుణ్యాన్ని గౌరవిస్తూ, సమాజ అభివృద్ధిలో కార్మికులు, చేతివృత్తిదారుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. యువత సంప్రదాయ వృత్తులతో పాటు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను కూడా అలవర్చుకోవాలని సూచించారు. వేడుకల్లో విశ్వకర్మ సమాజ పెద్దలు, నాయకులు, యువత, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## యానంబైలు పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

పాల్వంచ, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ రూరల్ మండలంలోని యానంబైలు పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ప్రకాశ్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయుల తరఫున రమణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ప్రాముఖ్యత, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి దారితీసిన చారిత్రక పరిస్థితులు, ప్రజల ఆకాంక్షలు గురించి వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల భాగస్వామ్యం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, ప్రతి పౌరుడి బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, రాష్ట్ర అభివృద్ధిలో యువత మరియు విద్యార్థుల పాత్రను వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించి సమాజం, రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ పతాకానికి వందనం సమర్పించిన అనంతరం ప్రజాస్వామ్య విలువలను పరిరక్షి స్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ప్రతిజ్ఞ చేశారు. దేశభక్తి, తెలంగాణ రాష్ట్ర స్ఫూర్తిని ప్రతిబింబించేలా పాఠశాల ఆవరణలో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బందిని పలువురు అభినందించారు.

## ఏఐ, మెషిన్ లెర్నింగ్‌పై 12 రోజుల శిక్షణ

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:



కొత్తగూడెం, సెప్టెంబర్ 16: వివేకవర్ధిని డిగ్రీ, పీజీ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీపై నిర్వహించిన 12 రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. విద్యార్థులకు నూతన సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహనతో పాటు కెరీర్‌కు అవసరమైన నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమ ముగింపు సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ ఎం. ప్రణవ్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ప్రిన్సిపాల్ సీహెచ్. సతీష్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బి. ఉమామహేశ్వరి విద్యార్థులను అభినందించారు. నూతన సాంకేతికతలను అందిపుచ్చుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

## గ్రంథాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:



తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. తెలంగాణ పోరాట చరిత్ర, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను నేటి తరం తెలుసుకోవాలని ఆయన అన్నారు. చరిత్ర, సంస్కృతి, ప్రజాస్వామ్య విలువలను ప్రజలకు చేరవేయడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి కె. కరుణకుమారి, గ్రేడ్2 గ్రంథపాలకురాలు ఎస్. లలితకుమారి, జి. మణిమృదుల, సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేవీకేలో ఏకలవ్య విద్యార్థుల విద్యా సందర్శన

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:



పాల్వంచ ఏకలవ్య మోడల్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు భద్రాద్రి కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)ను గురువారం సందర్శించారు. కేవీకే సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డా. టి. భరత్ విద్యార్థులకు కేంద్రం లక్ష్యాలు, విధులు, వ్యవసాయ కార్యకలాపాలను వివరించారు. విద్యార్థులు సమగ్ర వ్యవసాయ విధాన యూనిట్లు, విత్తనోత్పత్తి క్షేత్రాలు, ప్రదర్శనా విభాగాలను సందర్శించి ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన పొందారు. అనంతరం 'స్వచ్ఛతా హి సేవా'లో భాగంగా కేవీకే సిబ్బందితో కలిసి స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు దోహదపడింది.

## గణేష్ మండపం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని పాత పాల్వంచ రామానంద తీర్థ కాలనీలోని గణేష్ మండపం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. గణేష్ ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షుడు, విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన మంత్రి గడిదేశి వెంకటేశ్వర్లు జెండా ఎగురవేశారు. అనంతరం వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పూర్తి గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనమైన రోజును స్మరించుకుంటూ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గడ్డం అజయ్‌కుమార్, గడిదేశి సాయిభరత్, కాలవ అక్షయ్, వంశీ, గడిదేశి ఆదిత్య, రామదుగు రామకృష్ణ, దేగల రమణ, గడ్డం స్వర్ణ, నీలం ముత్తమ్మ, భాను తదితరులు పాల్గొన్నారు.



## పోస్టల్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ నామినీకి అందజేత

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 17)

దుమ్ముగూడెం మండలం దుమ్ముగూడెం సబ్ పోస్ట్ ఆఫీస్ లో గురువారం ఇన్సూరెన్స్ సొమ్ము రెండు లక్షల రూపాయలు మరణించిన వ్యక్తి నామిని అయిన భార్య రాజేశ్వరి కి పోస్టల్ అధికారులు అందచేశారు ఈ సందర్భంగా పోస్టల్ అధికారులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో పోస్టల్ శాఖ అందిస్తున్న సేవల ను ప్రతిఒక్కరు ఉపయోగించు కోవాలని బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ల నందు ఇన్సూరెన్స్ సౌకర్యం లభిస్తుందని కేవలం సంవత్సరానికి 556 రూపాయలు ఆక్సిడెంటల్ ఇన్సూరెన్స్ చేస్తే 10 లక్షల రూపాయలు కవరేజ్ అవుతుంది అని అన్నారు సింగవరం బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో రామదాసు శ్రీనివాసు సేవింగ్స్ బ్యాంక్ ఎకౌంటు తీసుకున్నారు దీనిలో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకంలో భాగంగా 436 రూపాయలు సంవత్సరానికి చెల్లించారు. శ్రీనివాస్ ఆకస్మికంగా మరణించడంతో పోస్ట్ ఆఫీస్ లో తీసుకున్న పాలసీ వలన అతని భార్య రామదాసు రాజేశ్వరికి రెండు లక్షల రూపాయలు క్లెయిమ్ పోస్ట్ ఆఫీస్ ద్వారా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పోస్ట్ మాస్టర్ రవి ఎం ఓ సుధీర్ సింగవరం మాజీ సర్పంచ్ మనేశ్వరరావు సింగవరం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ కిరణ్ పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు

## మోదీ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన బీజేపీ శ్రేణులు

సారపాక, ప్రభాతవార్త:



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో సారపాకలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా మోదీ పేరు మీద పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతాంగ పోరాట వార్షికోత్సవ సభ

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 17)



దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామం వద్ద యలమంచి సీతారామయ్య భవనంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన గురువారం జరిగింది ఈ సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ డిసిసి చైర్మన్ యలమంచి రవికుమార్ మాట్లాడుతూ గడి దొరల దౌర్జన్యాలు నిజాం నిరంకుశ పాలన పై బందుకు గురి పెట్టింది ఆనాటి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలే అని అన్నారు నిజాం సాయుధ పోరాట లక్ష్యం ఇంకా మిగిలే ఉందని నైజాం మోడల్ పాలన నుండి తెలంగాణకు విముక్తి జరిగిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు సెప్టెంబర్ 17 చరిత్రాత్మక సందర్భాన్ని వక్రీకరిస్తూ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నాయని బిజెపి ఆర్ఎస్ఎస్ లాంటి మతోన్మాద పార్టీలు దానికి వేరే భాష్యం చెబుతున్నాయని దుయ్యబట్టారు నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన వీరోచిత పోరాటానికి మతం రంగు పులిమి దాన్ని ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందువులు చేసిన తిరుగుబాటుగా అబద్దాలతో వక్రీకరణతో చిత్రకరించే ప్రయత్నాలు చేస్తున్నాయనీ వీటికి భిన్నంగా కమ్యూనిస్టులు మాత్రమే నిజం పాలన నుండి హైదరాబాదు రాజ్య విముక్తి కోసం జరిగిన వీరోచిత రైతంగ పోరాట వారసత్వాన్ని వాస్తవాలను ప్రజలు ముందు ఉంచుతున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు సెప్టెంబర్ 17న విలీనం దినమనీ విమోచన దినామని నవాబు లొంగిపోయిన దినమని ఎవరి దృక్పథాలను అవసరాలను బట్టి వారు వ్యాఖ్యనిస్తున్నారు ఈ వ్యాఖ్యలు అన్నిటిలో కొన్ని వాస్తవాలు ఉండవచ్చు సెప్టెంబర్ 17న నైజాం సైనికులు యూనియన్ సైనికుల లొంగిపోయి హైదరాబాద్ సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయడానికి నిజాం అంగీకరించాడు ఆ రకంగా నిజాం పాలన నుండి హైదరాబాదు ప్రజలకు విమోచన కలిగింది ఈ వివరాలతో ఎవరికి పేచి ఉండదు ఈ వివరాలు మాత్రమే ప్రస్తావించుకుంటే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట గొప్పతనాన్ని మరుగుపరిచే ప్రయత్నం అవుతుంది. బిజెపి చరిత్రను వక్రీకరిస్తుందని మాట్లాడేది మానుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరిక చేశారు వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు కార్యకర్తలు 4,000 మంది మరణించడం 3000 గ్రామాల్లో 10 లక్షల ఎకరాలు భూమి పంచడం ఇది కమ్యూనిస్టులు కే సాధ్యమని భూమికోసం భుక్తి కోసం వెట్టి సాకిరి విముక్తి కోసం జరిగిన ఓ గొప్ప పోరాటమని కళ్ళుండి చూసి ప్రతి ఒక్కరికి అర్థమవుతుందని బిజెపి ఆర్ఎస్ఎస్ పరివార శక్తులు అర్థం చేసుకోవాలని రవికుమార్ గుర్తు చేశారు ఆనాటి అమరవీరుల స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని పోరాటాలలో ప్రజలందరూ తరతరాలుగా వ్యవసాయం సాగు చేస్తున్న వారందరికీ ఆటవి హక్కుల గుర్తింపు చట్టం 2006 ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య కొర్స చిలకమ్మ సరియం కోటేశ్వరరావు వై. శ్రీను బాబు కొమరం చంటి మహమ్మద్ బేగ్ కాక కృష్ణ సర్పంచులు కొర్స లింగరాజు కొమరం శాంత తెల్లం ధర్మయ్య కృష్ణమూర్తి, నాగరాజు గట్టుపల్లి వెంకటేశ్వర్లు సీతారామయ్య తుర్రం రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# నరసాపురం పి హెచ్ సి ని తనిఖీ చేసిన రాష్ట్ర మలేరియా అడిషనల్ డైరెక్టర్

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 17)



రాష్ట్ర మలేరియా విభాగం అడిషనల్ డైరెక్టర్ ఎం అండ్ ఎఫ్ స్టేట్ ప్రోగ్రామింగ్ అధికారి డాక్టర్ పద్మజ గురువారం దుమ్ముగూడెం మండలం నరసాపురం పి హెచ్ సి ని సందర్శించి తనిఖీ చేశారు నరసాపురం వచ్చిన ఆమెకు ఆసుపత్రి వైద్య సిబ్బంది పుష్పగుచ్చం అందించి ఆహ్వానించారు అనంతరం ఆమె ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా కేసులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ల్యాబ్ ఫార్మసీలో మలేరియా కి సంబంధించిన స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు ల్యాబ్ లో ఇప్పటివరకు నమోదైన మలేరియా కేసుల వివరాలను మలేరియా కు సంబంధించిన మందుల స్టాక్ వివరాలను ఫార్మసిస్ట్ ల్యాబ్ టెక్నీషియన్ లను అడిగి తెలుసుకున్నారు, మలేరియా కేసులు పూర్తి సమాచారాన్ని భద్రపరచాలని అలాగే మలేరియా వచ్చిన రోగికి పూర్తి వైద్యాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు డెంగ్యూ మలేరియా వ్యాధుల పై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన పరుస్తూ, గ్రామాలను సందర్శించాలని ఆదేశించారుఅడిషనల్ డైరెక్టర్ వెంట భద్రాద్రి డిప్యూటీ బియ్యం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీధర్ గారు మలేరియా సూపర్వైజర్ డిడి డాక్టర్ విజయ్ కుమార్ నర్సాపురం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పావని రెడ్డి బి పి ఎం ఓ పాయం శ్రీనివాస్ రావు నరసాపురం వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

# వినాయక మండపాలను దర్శించి పూజలు నిర్వహించిన తహసీల్దార్

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 17)



కె లక్ష్మీ ్నపురం పెద్దనల్లబెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను దుమ్ముగూడెం తహసీల్దార్ మామిడి అశోక్ కుమార్ గురువారం దర్శించుకొని విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వినాయకుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని తహసీల్దార్ ఆకాంక్షి ంచారు వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు అనంతరం మండపాలను దర్శించుకొని పూజలు నిర్వహించిన తహసీల్దార్ కు గ్రామస్తులు శాలువాతో సన్మానించారుఈ కార్యక్రమంలో పెద్దనల్లబెల్లి సర్పంచ్ మడకం సారక్క నంది సీతారాములు గంధసిరి వెంకన్న కనుబుద్ది శ్రీను దేవా రాంలాల్ రాజు రెండ్డేడ్ల ప్రభాకర్ రెడ్డి ఊటుకూరి గోపయ్య పిచ్చి రెడ్డి కొన్నే రాములు ఆనంతుల రమేష్ నూకల కృష్ణ బోడపట్ల బాలకృష్ణ మాదూరి సూరిబాబు బిల్లా సాంబిరెడ్డి ఎల్లయ్య ఉలవ అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# దుమ్ముగూడెం నరసాపురం పి హెచ్ సి లలో శ్రమదానం

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 17)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ సూచనల మేరకు దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం పర్ణశాల పి హెచ్ సి లలో సిబ్బంది గురువారం శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలను గడ్డిని తొలగించారు ప్రతి నెల ఒకరోజు ఆసుపత్రి ఆవరణలో శ్రమదానం నిర్వహించి అందరూ కలిసి ఆటపాటలు భోజనాలతో గడపాలని డిఎం అండ్ హెచ్ ఓ సిబ్బందికి సూచించారు దీంతో దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం పర్ణశాల పి హెచ్ సి లలో శ్రమదాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రుక్మాకర్ రెడ్డి డాక్టర్ నయన పలువురు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

# ఆరోగ్యకరమైన గ్రామ నిర్మాణానికి శాఖల సమన్వయం అవసరం

## గర్భిణీలు బాలల ఆరోగ్యం

## పోషకాహారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు

## కట్టుపల్లి అంబేద్కర్

## గర్భిణీ చిన్న పిల్లలు అర్హులందరు

## టీకాలు తీసుకోవాలి

## ఎఫర్ట్ డైరెక్టర్ విజయ్ కుమార్

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 17)

ఆరోగ్యకరమైన గ్రామాల నిర్మాణానికి ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కట్టుపల్లి అంబేద్కర్ అన్నారు ముఖ్యంగా గర్భిణీలు బాలింతలు చిన్నారుల ఆరోగ్యం పోషకాహారం బాలల రక్షణ అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామంలో నున్న దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్యం-పోషకాహారం అంశాలపై కన్వెర్జెన్సీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ మాట్లాడుతూ హైరిస్క్ గర్భిణీలు తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను ముందుగానే గుర్తించి వారికి అవసరమైన వైద్య పోషకాహార సేవలు అందేలా శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు పిల్లలకు ఎటువంటి సమస్య ఎదురైనా వారికి





రక్షణ సంరక్షణ అవసరమైన సందర్భాల్లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అందుబాటులో ఉంటుందని తెలిపారు బాలల హక్కులు రక్షణపై తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గ్రామస్తులకు నిరంతరం అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు ఆదేవిధంగా సంప్రదాయంగా మన ప్రాంతంలో అందుబాటులో ఉన్న చిరుధాన్యాలు ఆకుకూరలు స్థానిక పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల వినియోగాన్ని పెంచాలని అంబేద్కర్ సూచించారు చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సమతుల్యమైన పౌష్టికాహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు

### 44 గ్రామాల్లో ఆరోగ్యం – పోషకాహారంపై ఎఫర్ట్ కార్యక్రమాలు

ఎఫర్ట్ సంస్థ డైరెక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ మండలంలోని 44 గ్రామాల్లో ఆరోగ్యం, పోషకాహార అంశాలపై సంస్థ పనిచేస్తోందన్నారు గర్భిణీలు బాలింతలు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు పైలట్ ప్రాజెక్టుగా ఐదు గ్రామాల్లో కిచెన్ గార్డెన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలను అంగన్వాడీ కేంద్రాలకు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేయించుకునేలా అవగాహన కల్పిస్తున్నామని పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి అవసరమైన వారికి ఎన్ ఆర్ సి ద్వారా మెరుగైన వైద్యం పోషకాహారం అందేలా వారిని ఎన్.ఆర్.సి. భద్రాచలంలో జాయిన్ చేయుటకు జరుగుతున్నదని వివరించారు బాలల స్నేహపూరిత మండలంగా తీర్చిదిద్దుతాం గ్రామాన్ని బాలల స్నేహపూరితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని సర్పంచ్ తుర్రం నవీన్ తెలిపారు ఆరోగ్యం పోషకాహారం రక్షి త మంచినీరు పారిశుధ్యం పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆరోగ్యకరమైన గ్రామాన్ని నిర్మిస్తామని చెప్పారు ములకపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రుక్మాకర్ రెడ్డి మాట్లాడుతూ గర్భిణీలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి వ్యాధుల నివారణకు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు సమావేశంలో రక్షి త మంచినీరు పారిశుధ్యం పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతి నెలా ఎన్.హెచ్.ఎన్.డి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి గర్భిణీలు బాలింతలు పిల్లలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందేలా శాఖల మధ్య సమన్వయం పెంచాలని నిర్ణయించారు ఈ కార్యక్రమంలో ములకపాడు సర్పంచ్ పర్సిక తులశమ్మ వైద్య శాఖ సిబ్బంది ఎఫర్ట్ సంస్థ సిబ్బంది గర్భిణీలు బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రధాన రహదారిపై నేలకొరిగిన భారీ వృక్షం

## రెండు గంటల పాటు నిలిచిపోయిన వాహనాలు

## సర్పంచ్ చొరవతో భారీ వృక్షం తొలగింపు

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 17)

భద్రాచలం చర్ల ప్రధాన రహదారి దుమ్ముగూడెం మండలం బైరాగులపాడు గ్రామ సమీపంలో గురువారం మధ్యాహ్నం అకస్మాత్తుగా వచ్చిన గాలి దుమారా వర్షానికి భారీ వృక్షం రహదారికి అడ్డంగా నేలకొరిగింది దీంతో ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి సుమారు రెండు గంటల పాటు వాహనాలు నిలిచిపోయాయి ఈ సందర్భంగా చర్ల వైపు నుండి వస్తున్న 108 వాహనం కూడా నిలిచిపోయింది విషయం తెలుసుకున్న ప్రగళ్ళపల్లి సర్పంచ్ తుర్రం నవీన్ అక్కడికి చేరుకొని గ్రామస్తుల సహకారంతో భారీ వృక్షాన్ని తొలగించారు దీంతో ప్రయాణికులు వాహనదారులు స్థానిక సర్పంచ్ చొరవను అభినందించారు భారీ వృక్షాన్ని తొలగించడంతో వాహన రాకపోకలు యధావిధిగా కొనసాగాయి ప్రతి ఆర్ అండ్ బి సిబ్బంది వచ్చి వృక్షాన్ని తొలగించేదాకా చూడకుండా తన వంతు బాధ్యతగా కోతమిషన్ సహాయంతో భారీ వృక్షాన్ని తొలగించి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చేసిన సర్పంచ్ నవీన్ ను పలువురు గ్రామస్తులు వాహనదారులు అభినందించారు



# మద్ది రామిరెడ్డి మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ సంతాపం

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 17)

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లక్ష్మీ ్నగరం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మద్ది రామిరెడ్డి సంతాప సభ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం జరిగిందికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం హరికృష్ణ ఆధ్వర్యంలో లక్ష్మీ ్న నగరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ సంతాప సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొని మద్ది రామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ మాట్లాడుతూ మద్ది రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఎంతోకాలంగా సేవలందించిన సీనియర్ నాయకులని ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి అని గుర్తు చేసుకున్నారు పార్టీ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారుఆయన అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి ఆయన కుటుంబ సభ్యులకు అభిమానులకు తీరని లోటని అన్నారు మద్ది రామిరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లంక శ్రీనివాసరావు (అబ్బులు) యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ది ప్రవీణ్ ఎస్ సి సెల్ మండల అధ్యక్షుడు కుసిని రవి సీనియర్ కాంగ్రెస్ నాయకులు నటరాజ స్వామి తోటమల్ల సంగీతరావు కెల్లా శేకర్ గద్దం బాలాజి డింగి సందీప్ రెడ్డి పైడిగూడెం సర్పంచ్ కంగాల వెంకటేష్ మాజీ ఎంపీటీసీ తెల్లం బీమరాజు డింగి నాగేశ్వరరెడ్డి తోట రమేష్ అర్జున్ రావు లంక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# పర్ణశాలలో గణేష్ విగ్రహాల నిమజ్జనాల పై పరిశీలన

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 17)

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో గోదావరి నది వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనం ఏర్పాట్లు చేయాలంటూ స్థానిక సర్పంచ్ వాగే ఖాదర్ బాబు ఆధ్వర్యంలో గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు గత రెండు సంవత్సరాలుగా సీతమ్మ సాగర్ ప్రాజెక్టు పనుల వల్ల పర్ణశాల గోదావరి వద్ద గణేష్ నిమజ్జనాలు జరగకుండా అధికారులు నిలుపుదల చేశారు ప్రస్తుతం సీతమ్మ సాగర్ పనులు కొనసాగడం లేదని పర్ణశాల చుట్టుపక్కల ప్రాంతాలలో మండపాల్లో కొలువైయున్న గణేష్ విగ్రహాల నిమజ్జనాలకు అనేక ఇబ్బందులను భక్తులు ఎదుర్కొంటున్నారని పర్ణశాలలో ఈ సంవత్సరం గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అధికారులు అన్ని ఏర్పాటు చేయాలంటూ స్థానిక గ్రామపంచాయతీ



కార్యవర్గం గ్రామస్తులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వెంకటరావు సూచనల మేరకు మండల అధికారులు పర్ణశాలలోని గోదావరి వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనాల పై సాధ్య సాధ్యాలను పరిశీలించారు ఇదిలా ఉండగా స్థానిక సర్పంచ్ వాగే ఖాదర్ బాబు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ గోదావరి నది వద్ద ఎవరికి ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా నిమజ్జన ఏర్పాట్ల పనులు చేపట్టారు దీంతో గురువారం దుమ్ముగూడెం మండల తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ సిఐ వెంకటప్పయ్య ఎంపీడీవో వివేక్ రామ్ పలువురు ఇరిగేషన్ అధికారులు మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి గోదావరి ప్రాంతాన్ని పరిశీలించారు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన నిమజ్జన పనులను పరిశీలించారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గణేష్ విగ్రహాల నిమజ్జనం చేయాలా వద్దా అనే విషయాన్ని తెలుపుతామని గ్రామస్తులకు పంచాయతీ సిబ్బందికి వారు తెలిపారు

## వైద్యశాలకు వచ్చేవారికి మెరుగైన వైద్యం అందించాలి

**చత్తీస్‌గఢ్ నుంచి వచ్చే వారి చికిత్సలు అందించాలి**

**కేసుల వివరాలు నమోదు చెయ్యాలి అడిషనల్ డైరెక్టర్ డా. పద్మ**

చర్ల,సెప్టెంబర్ ( ప్రభాతవార్త )



ఏజన్సీ గ్రామాల నుండి వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని చత్తీస్‌గఢ్ రాష్ట్రం వచ్చే రోగులకు చికిత్సలు అందించి విధిగా సంబందిత రికార్డులో నమోదు చేసి నివేదిక పంపించాలని అడిషనల్ డైరెక్టర్ (టి!!బి) డా.పద్మజ డిడి విజయ్ కుమార్ ఆదేశించారు.గురువారం చర్ల మండల కేంద్రంలోని కొయ్యూరు పిహెచ్ సీని ఆకస్మికంగా సందర్శించారు. వైద్యశాలలో రోగులకు అందుతున్న వైద్యాన్ని అడిగితెలుసుకొని అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ మలేరియా టెక్నికల్ సూపర్ వైజర్ పాజిటివ్ కేసులను తప్పనిసరిగా ఫాలోఅప్ చేయాలని కేసులు పెరగకుండా యాంటీ లార్వా కార్యక్రమాలు ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.పక్క రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్ నుండి వచ్చే జ్వర పీడితులను తప్పనిసరిగా పరీక్షి ంచి, వారి జాబితాను రాష్ట్రానికి పంపాలని ఆదేశించారు. అనంతరం పిహెచ్ సీ ఆవరణలో మొక్కలు నాటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంపై సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో డా. శ్రీధర్ మెడికల్ ఆఫీసర్ డా.హారిక హోమియో వైద్యురాలు పూజ డిపిఎంవో పాయం శ్రీనివాసరావు కె.రమాదేవి ( సిహెచ్ వో ) ఏఎంవో కృష్ణయ్య మలేరియా టెక్నికల్ సూపర్ వైజర్ రామకృష్ణ ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణనాథుడి నిమజ్జనం

**కన్నుల పండువగా శ్రీ సిద్ధి వినాయకుడి ఊరేగింపు**

**వెయ్యి మందికి పైగా అన్న ప్రసాద వితరణ**

సారపాక, ప్రభాతవార్త:

సారపాక సుందరయ్య కాలనీలో పోట్టు ఏసుబాబు ఆధ్వర్యంలో మూడు రోజులుగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా సాయంత్రం శ్రీ సిద్ధి వినాయకుడి నిమజ్జనోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ప్రత్యేకంగా అలంకరించిన వినాయక విగ్రహాన్ని భక్తుల జయజయధ్వానాల మధ్య ఊరేగించారు. డీజే సంగీతానికి యువత ఉత్సాహంగా నృత్యాలు చేయగా, మహిళలు, చిన్నారులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. గణనాథుడి నామస్మరణలు, భక్తుల జయజయధ్వానాలతో సుందరయ్య కాలనీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.సుమారు వెయ్యి మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదాన్ని అందించి సేవాభావాన్ని చాటుకున్నారు.మూడు రోజుల పాటు ఘనంగా సాగిన ఉత్సవాలు నిమజ్జనంతో ముగిశాయి.



## అనుబంధ సంఘాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి

**ఎంఆర్పీఎస్-ఎంఎస్పీ జిల్లా సమీక్ష సమావేశంలో పిలుపు**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఎంఆర్పీఎస్-ఎంఎస్పీ అనుబంధ సంఘాల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. మండల ఇన్‌చార్జి రావులపల్లి ఈశ్వరయ్య మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి ములకలపల్లి రవి మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనుబంధ సంఘాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని, జాతీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని రవి మాదిగ పిలుపునిచ్చారు. అక్టోబర్ 2న మద్యపాన నిషేధంపై రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించినట్లు మహిళా నాయకులు పేర్కొన్నారు.ఈ సమావేశంలో సంఘ గౌరవ అధ్యక్షుడు కొత్తపల్లి సోమయ్య మాదిగ, జిల్లా నాయకులు, మహిళా నాయకులు, వివిధ మండలాల ఇన్‌చార్జీలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సేవకుని కుటుంబానికి ఆర్థిక చేయూత

**మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన డాక్టర్ గొల్లమందల నోవా**

కల్లూరు, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త



అనారోగ్యంతో మృతి చెందిన క్రీస్తు సంఘ సేవకుని కుటుంబానికి వైరా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ డాక్టర్ గొల్లమందల నోవా ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన క్రీస్తు సంఘ సహోదరుడు నల్లగట్ల హానోకు (చిన్న రోశయ్య) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం నిర్వహించిన ఆయన జ్ఞాపకార్థ కూడిక కార్యక్రమంలో డాక్టర్ గొల్లమందల నోవా పాల్గొని హానోకు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నిరుపేద కుటుంబ పరిస్థితులను తెలుసుకున్న ఆయన, కుటుంబానికి తనవంతు అండగా నిలిచేందుకు కెసిఎంబిఐ ద్వారా హానోకు సతీమణి నల్లగట్ల రోషమ్మకు ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, కష్టకాలంలో వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. సేవకుని కుటుంబాన్ని ఆదుకోవడం పట్ల పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైరా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డిప్యూటీ డైరెక్టర్ ఇస్వేపల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అయినాల శ్రీనివాసరావు, సహోదరులు నల్లగట్ల ఆనందయ్య, మెరుగు యాకోబు, మన్నెం సుదర్శన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రూ.65 లక్షలతో మోరంపల్లి బంజర పీహెచ్‌సీ అభివృద్ధి

**ఔషధ నిల్వ గదికి భూమిపూజ**

**చేసిన ఐటీడీఏ పీవో బి.రాహుల్**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మౌలిక సదుపాయాలను ఐటీసీ సిఎస్ ఆర్ నిధులు అనుబంధ సంస్థ ద్వారా రూ.65 లక్షల విలువైన మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ఔషధ నిల్వ గది నిర్మాణానికి గురువారం ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ నూతన ఔషధ నిల్వ గది పీహెచ్‌సీతో పాటు దాని పరిధిలోని 24 ఆరోగ్య ఉపకేంద్రాలకు అవసరమైన మందుల నిల్వ, నిర్వహణకు ఉపయోగపడనుందని అన్నారు. ఇప్పటికే ఐటీసీ అనుబంధ సంస్థ ఆధ్వర్యంలోఆధ్వర్యంలో ప్రయోగశాల, వైద్య పరికరాలు, ఓపీ-ఐపీ వార్డుల అభివృద్ధి, ప్రసూతి గదులు, మరుగుదొడ్లు, ర్యాంపులు, పార్కింగ్, లైటింగ్, ప్రహరీ గోడ తదితర మౌలిక వసతులు కల్పించారని పేర్కొన్నారు. వైద్యశాల పనితీరుపై అధికారులతో చర్చించారు.అభివృద్ధి పనుల అనంతరం పీహెచ్‌సీలో వైద్య సేవల వినియోగం పెరిగి రోజుకు 150 మందికి పైగా ఔట్‌పేషెంట్లు వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుత సంవత్సరంలో జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల (ఎన్‌క్యూఏఎస్) ధ్రువీకరణ సాధించే దిశగా పీహెచ్‌సీ కృషి చేస్తోందని అన్నారు. అనంతరం ప్రజారోగ్య సేవల బలోపేతానికి ఐటీసీ , అనుబంధ సంస్థలు అందిస్తున్న సహకారాన్ని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొర్రా సుభద్ర, ఉప సర్పంచ్ పొక్కుల రవి,అదనపు డీఎంహెచ్ఓ డా. సైదులు, ఐటీసీ ప్రతినిధులు చెంగల్‌రావు, జయప్రకాష్ రామస్వామి,పంచాయతీ కార్యదర్శి భవానీ, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన ఖమ్మం అర్బన్ మండల క్రీడలు

ఖమ్మం అర్బన్, సెప్టెంబర్17(ప్రభాత వార్త )



ఖమ్మం అర్బన్ మండల క్రీడలు గురువారం న్యూ విజన్ పాఠశాల క్రీడ మైదానంలో ఖమ్మం అర్బన్ మండల్ నార్త్ లెవెల్ గేమ్స్ మీట్ ను ఎంఈఓ శైలజా లక్ష్మి ౖమ డి వై ఎస్ ఓ సునీల్ రెడ్డి క్రీడల కన్వీనర్ ఎండి అబుద్ అలీ జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడల్ని ప్రారంభించారని ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి బియ్యని కృష్ణయ్య తెలియజేశారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారిని శైలజాలక్ష్మి ౖమ,డి వై ఎస్ ఓ సునీల్ రెడ్డి, కన్వీనర్ న్యూ విజన్ స్కూల్ ప్రిన్సి పల్ అబుద్ ఆలీ, డివిజన్ స్కూల్ డైరెక్టర్స్ కార్తీక్ మరియు స్ఫూర్తి మాట్లాడుతూ ఖమ్మం అర్బన్ మండలం నార్త్ లేవల్లోని ప్రభుత్వ ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మొదటిరోజు అండర్ 14, 17 , బాలుర కబడ్డీ కోకో వాలీబాల్ మొత్తం 105 టీములకు గాను 864 మంది విద్యార్థులు పాల్గొనడం క్రీడా స్ఫూర్తి కి నిదర్శనంగా జిల్లా స్థాయి క్రీడలకు మించి క్రీడల్లో పాల్గొనుటకు వచ్చిన అందరికీ ఆల్ ద బెస్ట్ చెప్పి గెలుకోటములని స్పోర్టివ్ గా తీసుకోవాలని వారు సూచించారు. మండల కమిటీ సభ్యులు నాగుల్ మీర , రాము నాగ ప్రసాద్ , రోజ, సంపత్ కుమార్, విజయ కుమారి, మరియు పిడి పిఇటిలు నాగేశ్వరరావు, నరసయ్య కోకో నేషనల్ రేఫరి, సత్యనారాయణ కబడ్డీ నేషనల్ రేపరీ, మరియు ఆర్గనైజింగ్ పిడీలు సంపత్ కుమార్ వెంకటేశ్వర్లు శంకర్ తులసి ప్రైవేట్ స్కూలు పిఈటి ,పి డి లు పూర్తి సహకారం అందించి టోర్నమెంట్ విజయం కావడానికి సహకారం అందించారని సెక్రటరీ బి కృష్ణయ్య తెలియజేశారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

ప్రభాతవార్త గాంధీ చౌక్ సెప్టెంబర్ 17.

తెలంగాణ ప్రజా పాలన దినోత్స వాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్ర గ్రంథాలయం, ఖమ్మంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ, ఖమ్మం చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక ముఖ్యమైన రోజని, ప్రజాస్వామ్య పాలనకు సంబంధించిన చారిత్రాత్మక పరిణామాలను స్మరించుకోవడంతో పాటు, ప్రజాస్వామ్య విలువలు, ప్రజల హక్కులు మరియు బాధ్యతలపై అవగాహన పెంపొందించుకోవాల్సి న అవసరం ఉందని ఈ సందర్భంగా తెలిపారు. మహ్మద్ ఖాదర్ బాబా మాట్లాడుతూ, ప్రజలకు విజ్ఞానం మరియు సమాచారాన్ని అందించడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. విద్యార్థులు, యువతలో చరిత్ర, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం మరియు సామాజిక బాధ్యతలపై అవగాహన పెంపొందించేందుకు గ్రంథాలయాలు మరింత చురుకుగా పనిచేయాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల చారిత్రాత్మక పోరాటాలు, త్యాగాలు మరియు ప్రజాస్వామ్య ఆకాంక్షలను నేటి తరానికి చేరవేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడుతూ సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. పద్మజ, కార్యాలయ సిబ్బంది, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ప్రజా పాలన దినోత్స వం సందర్భంగా పాల్గొన్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.




## అసమాన తల సమాజాన్ని అసాధారణ త్యాగాలతో మార్చాలిపోటు రంగారావు

ఖమ్మం అర్బన్, సెప్టెంబర్ 17(ప్రభాత వార్త )




ప్రపంచంలో అసమానతలు పెరిగిపోయి ప్రజలు అనేక నిరుద్యోగము అధిక ధరలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీటన్నిటికీ కారణమైన పాలకులు అనుసరిస్తున్న పెట్టుబడి దారి కార్పొరేట్ దోపిడీ విధానాలపై కార్మిక వర్గం అన్ని వర్గాల ప్రజలు పోరాటాలు నిర్వహించాలని సిపిఐ ఎంఎల్ మాసులైన్ రాష్ట్ర కార్యదర్శి పోటురంగారావు పిలుపునిచ్చారు. గురువారం నిజాంబాద్ జిల్లాలో సిరికొండ మండలం గట్కోలు గ్రామంలో పార్టీ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులురాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి కృష్ణ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా రాజకీయ భూగోళం జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు పోటు రంగారావు హాజరై పాల్గొని ప్రసంగిస్తూ, దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక సంక్షేమం పేరిట 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి, కార్మిక హక్కులను కాలరాచివేసిందని కార్మికులను కట్టు బానిసలుగా యాజమాన్యాలకు లాభాలు చేకూర్చే వారిగా తయారుచేసినారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్మనీలోహిట్లర్ కు రచయితలు, ఉద్యోగులు, మధ్య తరగతి వర్గాలు మద్దతు తెలిపినందున నిరంకుశ విధానాలతో ప్రజల పైన ఆర్థిక,రాజకీయ సంక్షోభాలను పక్కదారులు పట్టించడానికి ఫాసిస్ట్ విధానాలు రుద్ది ప్రజలను ఊ చకోతకోశారని, నేడు భారతదేశంలో కూడా, బిజెపి ఆర్ఎస్ఎస్ శక్తులు ప్రజల మధ్య చీలికలు తీసుకొచ్చే మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ఫాసిస్టు విధానాలను అమలు చేస్తున్న తరంలో ఉద్యోగులు మరి తదిత వర్గాలు వారికి మద్దతు ఇవ్వటం, జై శ్రీరామ్ తో పలకరించుకోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్యలో రాముని ఆలయం నిర్మాణంలో ఆర్ఎస్ఎస్,బి జె పి,బజరంగ్ దళ్,విశ్వహిందూ పరిషత్తు కార్యకర్తలు 2000 కోట్ల రూపాయలను అవినీతి చేశారని దానిమీద సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులైన వారిని కఠినంగా గా శిక్షి ంచాలని ఆయన డిమాండ్ చేశారు. మహికో, కార్గిల్ కంపెనీలు వ్యవసాయ రంగాన్ని కబలించడానికి మోడీ ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చి సహకరిస్తుందని ఆయన విమర్శించారు. కౌలు రైతులు 22 లక్షల మంది తెలంగాణలో ఉన్నారని,వారు గిట్టుబాటు ధరలు లేకపోవడం వలన ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరానికి 5 లక్షల మంది వ్యవసాయ రంగం నుండి గెంటివేయబ డుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో గౌతమ్ ఆధానీ వ్యాపారం కూల్ డ్రింక్స్, మంచినీళ్లు, ఐటి రంగం, రోడ్లు,బొగ్గు మొదలైన వాటిల్లో165దేశాల్లో వ్యాపారాలు చేస్తూ, లక్షల కోట్ల రూపాయలు సంపాదించాడని, 1500 రెట్లు గౌతం అదాని సంపద పెరిగిందని మోడీ అండదండలు మెండుగా ఉన్నాయని ఆయన విమర్శించారు. షాపూర్ మిస్త్రి ఐ టీ రంగం మీద పట్టు సంపాదించాడ ని కార్మికుల శ్రమ శక్తి తో సంపాదించాడనిఅయన అన్నారు. పెట్టు బడి దారి విధానం ధనవంతులవైపు ఉంటుందని, భారతదేశంలో పెట్టుబడిదారీ విధానం అమలవుతుందని దానికి వ్యతిరేకంగా ప్రజల పోరాడాలని ప్రజల పిలుపునిచ్చారు.

## ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అడిషనల్ డీసీపీ

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.



తెలంగాణ ప్రజా పాలన దినోత్స వం సందర్భంగా గురువారం అడిషనల్ డీసీపీ రామానుజం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిదంగా సిటీ అర్మ్ డ్ పోలీస్ హెడ్ క్వాటర్స్ లో అడిషనల్ డీసీపీ కుమారస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

## చౌడవరం అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం

పెనుబల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

కల్లూరు ప్రాజెక్ట్ లంకపల్లి సెక్టార్ చౌడవరం 2 అంగన్వాడి కేంద్రం నందు గురువారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపివో మెహరున్నీసా, సూపర్వైజర్ అనురాధ తల్లులకు తీసుకోవాల్సి న పోషకహార పదార్థాలు గురించి అవగాహన కల్పించారు. ఎసిడిపివో మాట్లాడుతూ ప్రతిబిడ్డకు సరియైన సమయంలో సరైన తక్కువ ఖర్చుతో కూడిన ఎక్కువ పోషకాహారాలు పదార్థాలు ఉన్న ఆహారాలు ఇవ్వాలని, అంగన్వాడీ కేంద్రాలలో మెనూ ప్రకారంగా వంట చేసి తల్లులు అందరూ కేంద్రంలోని భోజనం చేసేలా చూడాలని, ప్రతినెలా పిల్లల బరువులు చూసి గుర్తించి తక్కువ బరువు ఉన్న పిల్లలని గుర్తించి తల్లులకి కౌన్సి లింగ్ ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించి. ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అనురాధ అంగన్వాడీ టీచర్స్ సామ్రాజ్యం, శకుంతల రాణి, క్రాంతి పాల్గొన్నారు.



## ఫలించిన ఏఐటీయుసి పోరాటం

కల్లూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

తమ 9 నెలల పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని బుధవారం నుండి ఏఐటియుసి ఆధ్వర్యంలో కల్లూరు మున్సి పల్ కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెను గురువారం తాత్కాలిక విరమణ చేశారు. మొత్తం తొమ్మిది నెలల వేతనాలకు కాను ఆరు నెలల వేతనాలను ఇవ్వడానికి కమిషనర్ చైర్మన్ ఒప్పుకొని తక్షణం నాలుగు నెలల వేతనాలను విడుదల చేయడంతో కార్మికులు సమ్మెను తాత్కాలిక విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ సీనియర్ నాయకులు సింగు నరసింహారావు మాట్లాడుతూ వేతనాల కొరకు సమ్మెలు చేయటం దురదృష్టకరమన్నారు. గతంలో సమ్మె చేసిన సమయంలో ఈ పరిస్థితి రానీయమని చైర్మన్ అప్పటి అధికారులు హామీ ఇచ్చారని కానీ మరలా సమస్య పునరావతం అవడంతో తప్పనిసరి పరిస్థితిలో సమ్మె చేయాల్సి వచ్చింది అన్నారు. ఏఐటియుసి సమ్మెకు స్పందించిన అధికారులు , చైర్మన్ ఆరు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించడానికి సుమకుత వ్యక్తం చేశారన్నారు . అందులో భాగంగానే నాలుగు నెలలు పెండింగ్ శాలరీను తక్షణమే విడుదల చేశారని ఆయన వెల్లడించారు. ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు మాట్లాడుతూ పీఎఫ్ ఈఎస్ఐ విడుదల చేస్తామని గతంలో ఇచ్చిన హామీని నెరవేర్చలేదని తక్షణమే కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. నిత్యవసర సరుకులను అందజేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి జీతాల సమస్య కల్లూరు మున్సి పాలిటీలో పునరావతం అవుతుందని ఈసారి పునరావతం కాకుండా చూసే బాధ్యత చైర్మన్ అధికార యంత్రాంగం, పాలకవర్గంపై ఉందన్నారు . ఇదే సందర్భంలో కల్లూరు మున్సి పాలిటీ అభివృద్ధి కొరకు ఏఐటియుసి కట్టుబడి ఉందన్నారు. నాలుగు నెలల జీతాన్ని తక్షణమే అందించడంతోపాటు మరో రెండు నెలల జీతం అక్టోబర్ మొదటి తారీకు వరకు చెల్లించేలా చర్చలు సఫలమయ్యాయని ఆయన సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కార్యదర్శి వేము రాంబాబు, బికెఎంయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ, తెలంగాణ రాష్ట్ర మున్సి పల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కల్లూరు అధ్యక్ష కార్యదర్శులు ఓడల కృష్ణ, సయ్యద్ వజీర్ మియా సహాయ కార్యదర్శులు చింతపల్లి శ్రీను, బాబు గౌడ్, చిన్న, రాంబాబు మణిరాజు, ఉపాధ్యక్షురాలు యశోద, అంజలి, మరియమ్మ , కోశాధికారి కంభంపాటి ప్రకాష్ నాయకులు ఖమ్మం పాటి సుధాకర్ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మాట నిలబెట్టుకున్న బయ్యారం సర్పంచ్

### -పంచాయతీలో నీటి తిప్పలకు శాశ్వత పరిష్కారం.!

**బయ్యారం,ప్రభాతవార్త,సెప్టెంబర్17:**

బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర తాగునీటి సమస్యకు సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ శాశ్వత పరిష్కారం చూపారు.మిషన్ భగీరథ నీరు సరిగ్గా అందక ఇబ్బందులు పడుతున్న రంగాపురం గ్రామస్తుల కోసం పాలకవర్గం సహకారంతో అధికారులను ఒప్పించి గ్రామంలో రెండు బోర్లు వేయించారు. ఆ రెండు బోర్లు విజయవంతంగా పడటంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ శాంతి కిషన్ నాయక్ మాట్లాడుతూ... ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.మరో రెండు మూడు రోజుల్లో పైప్‌లైన్, మోటార్ల ఏర్పాటు పూర్తి చేసి తాగునీటిని సరఫరా చేస్తామని తెలిపారు.గతంలో బయ్యారం ఉమ్మడి సర్పంచ్‌గా ఉన్నప్పుడు జగ్గతండా (నల్లాలబావి),కట్టుగూడెం ప్రాంతాల్లో బావులు తవ్వించామని,అలాగే నా భర్త కిషన్ నాయక్ ఎంపీపీగా ఉన్న సమయంలో జాఫర్‌బాద్‌లో ప్రాంతంలో బావి తవ్వించి తాగునీటి ఇబ్బందులను తీర్చామని ఈ సందర్భంగా గుర్తుచేశారు.దాదాపు 13 సంవత్సరాల తర్వాత మళ్లీ నీటి ఎద్దడి రావడంతో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టామన్నారు.ప్రజల మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని,బయ్యారం మండల ప్రజలకు ఏ కష్టం వచ్చినా తమ కుటుంబం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలను వక్రీకరిస్తున్నారు

### -సీపీఎం నాయకులు

**బయ్యారం,ప్రభాతవార్త,సెప్టెంబర్17:**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితాలను నేటి రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం వక్రీకరిస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కుంట ఉపేందర్,మండా రాజన్న ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం బయ్యారం మండల కేంద్రంలోని వేజెళ్ళ సైదులు రావు భవనం నుండి గాంధీ సెంటర్ నుండి మెయిన్ రోడ్డు వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు.అనంతరం నంబూరు మధు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన నాటి పోరాటాల త్యాగాలను కొందరు స్వార్థ రాజకీయాలకు వాడుకుంటున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో నిడికొండ చంటి,వల్లాల వెంకన్న,అంగిరేకుల నాగేశ్వరరావు, వెన్ను మోహన్,మంకెన తిరుపతిరావు, శ్యాంసుందర్,రూపేష్,లక్ష్మీపతి,రాము, కాసిం తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో విద్యార్థులకు సర్పంచ్ చేతుల మీదుగా బూట్లు,యూనిఫాంలు అందజేత

**బయ్యారం,ప్రభాత వార్త,సెప్టెంబర్17:**

బయ్యారం మండలంలోని కొత్తపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు ఏకరూప దుస్తులు,బూట్లు,బెల్టులను కొత్తపేట సర్పంచ్ ప్రవీణ్ నాయక్ గురువారం చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను ప్రభుత్వం కల్పిస్తోందని,విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం,వార్డు మెంబర్, ప్రీ ప్రైమరీ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



## మండలంలో ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

**గార్ల,సెప్టెంబర్17,ప్రభాతవార్త:**



భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నక్క శివకృష్ణ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదిన వేడుకలు సందర్భంగా గురువారం స్థానిక నెహ్రూ సెంటర్ లో రాష్ట్ర మైనార్టీ మోర్చా మాజీ కార్యదర్శి రావుక విమల్ కుమార్ జైన్ ముఖ్య అతిథిగా పాల్గొనగా మండల పార్టీతో కలిసి జన్మదిన కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం విమల్ కుమార్ జైన్ మాట్లాడుతు ప్రధాని నరేంద్ర మోడీ 25 సంవత్సరాల సుదీర్ఘ పరిపాలనలో ప్రజల మన్నిక పొందుతూ దేశ ప్రజలను సొంత బిడ్డల్లా కాపాడుకుంటూ దేశ రక్షణకు ప్రధాన ధ్యేయంగా భావించి మూడోసారి ప్రధానమంత్రి గా బాధ్యతలు చేపట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపారు. మోది ఆయురారోగ్యాలతో దేశ ప్రజలను కాపాడుకొని, మరింత ముందుకు దేశ ప్రజలను తీసుకెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గుగులోత్ దేవ, ప్రధాన కార్యదర్శి గోన సాయికృష్ణ, మచ్చ విజయ్, అసెంబ్లీ కోకన్వీనర్ తోడేటి నాగరాజు, జిల్లా నాయకులు, గుగులోతు గణేష్, కత్తి రాజేష్, రాంబాబు, బీజేవైఎం మండల అధ్యక్షులు, బోడసోనియా, హరికృష్ణ, వీరస్వామి, అజ్మీర రాము, తదితరులున్నారు.

## ప్రజాపాలనగా చిత్రీకరించడం చరిత్ర ద్రోహం

### -సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టేబోయిన శ్రీనివాస్

**గార్ల,సెప్టెంబర్17,ప్రభాతవార్త:**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని ప్రజాపాలనగా చిత్రీకరించడం చరిత్రను వక్రీకరించడమేనని, ఇది వేలాది మంది అమరవీరుల త్యాగాలను అవమానించడమే నని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టేబోయిన శ్రీనివాస్ అన్నారు. ఈనెల11నుండి ఘనంగా నిర్వహించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనగా సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న జాతీయ జెండాను ఎగురవేసి అమరవీరులకు ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం, దొరల పెత్తనానికి వ్యతిరేకంగా సాగిన మహోన్నత ప్రజా పోరాటమని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా రైతులు, కూలీలు, మహిళలు, పేద ప్రజలు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని గుర్తుచేశారు. అమరవీరుల పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, పోరాట ప్రాంతాల్లో స్మారక చిహ్నాలు ఏర్పాటు చేయాలని, ప్రతి సంవత్సరం అధికారికంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేదరమెట్ల గిరిప్రసాద్, ధూపాటి జనార్ధన్, భూక్య హరినాయక్, వార్డు మెంబర్ సలగం నీలమ్మ, అన్నం శ్రీనివాస్, దార్ల నాగేష్, భూక్య ఫుల్ సింగ్, మాగం లోకేష్, నరసింహాచారి, బాదం రాజేష్, సోమనబోయిన శివ, వెంకటేష్,మాగం రంగయ్య, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

### -జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్

**మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్17,ప్రభాతవార్త:**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని, ఉద్యోగులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ ధరించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, హౌసింగ్ పీడీ పురుషోత్తం లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, పూరి గుడిసె ఉన్న వారి వివరాలు సేకరించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అవగాహన కల్పించి, నిర్మాణం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, వివిధ దశలలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇండ్లకు బిల్లులు మంజూరు చేయాలని, రెండు పడకల గదుల నిర్మాణం లో కూడా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా ఉద్యోగులు సైతం బాధ్యతయుతంగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, తెలిపారు, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్స్, సిబ్బంది, క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా టూ వీలర్స్ పై వెళుతున్న క్రమంలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ప్రయాణం చేయాలన్నారు.హౌసింగ్ ఉద్యోగులు 22 మందికి హెల్మెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అబ్దుల్ హకీమ్,రాజన్న,అసిస్టెంట్ ఇంజనీర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సర్పంచ్ నేతాజీ ఆకస్మిక తనిఖీ

### మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా

**చింతకాని ప్రభాతవార్త**



మండల పరిధిలో నేరడ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆయన స్వయంగా పరిశీలించారు.వంటగదిలోకి వెళ్లి బియ్యం, కూరగాయల నిల్వలు, వంట చేసే విధానం, పరిశుభ్రతను పరిశీలించిన అనంతరం విద్యార్థులతో కలిసి వరుసలో కూర్చొని భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆప్యాయంగా పలకరిస్తూ "భోజనం ఎలా ఉంది నాన్నా? రుచిగా ఉందా? రోజూ ఇలాగే పెడుతున్నారా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా?" అంటూ ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం సర్పంచ్ నేతాజీ మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలంతా మన పిల్లలే అని వారికి అందించే భోజనం విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని సూచించారు. నాణ్యత లేని బియ్యం, కూరగాయలు వాడితే సహించేది లేదని, ప్రతిరోజూ మెనూ ప్రకారం గుడ్డు, పప్పు, ఆకుకూరలతో కూడిన పౌష్టికాహారం అందించాలన్నారు. వంటగది, తినే ప్రదేశం ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులు కూడా భోజన సమయంలో పిల్లలతోనే ఉండి నాణ్యతను గమనించాలని కోరారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీతో పాఠశాల సిబ్బంది అప్రమత్తమయ్యారు. సర్పంచ్ విద్యార్థులతో కలిసి భోజనం చేయడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోట బాలఏసు, గ్రామ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు చెవుల తిరుపతిరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.